


www.aksharamtelugudaily.com

# అక్షరం


సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

సోమవారం 8 జనవరి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 293 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## పెరుగుతున్న కొవిడ్ ముప్పు..!



• 3లో



## సామాన్యుడి ఇంట్లో కేటీఆర్ లంచ్

ఎక్స్‌లో ఆహ్వానంతో బోరబండకు
ఆతిథ్యం స్వీకరించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్
మురిసిన ఇబ్రహీంఖాన్ కుటుంబం
మీ దివ్యాంగ పిల్లల చికిత్సబాధ్యత నాదేనన్న కేటీఆర్

2

# ఆధార్.. అవస్థ!

- సవరణలకు రోజుల తరబడి పాట్లు
- ప్రస్తుతం 350 కన్నా తక్కువే
- అర్ధరాత్రి నుంచే ప్రజల బారులు
- మూడేళ్ల క్రితం నిలిపివేసిన కేంద్రం
- గతంలో రాష్ట్రంలో 1800 సెంటర్లు
- వాటిలో రోజుకు 50-60 టోకెన్లే
- ఇదివరకు మీ సేవల్లో మార్పులు
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న జనం

హైదరాబాద్, జనవరి 7

ఆధార్ కార్డులో చిరునామా మార్చాలి.. పేరులో దొర్లిన చిన్న తప్పును సవరించాలి.. ఇతర డాక్యుమెంట్లలో ఉన్న విధంగా పుట్టిన తేదీ సరి చేయాలి.. సాధారణంగానైతే ఇందుకు పెద్దగా సమయం పట్టదు. అధీకృత ఆధార్ కేంద్రానికి వెళ్తే ఒక గంటలోనే పూర్తవుద్ది. ఆన్‌లైన్‌లో అయితే అంతకంటే తక్కువ సమయమే పడుతుంది. కానీ, ఆన్‌లైన్‌పై ఎక్కువ మందికి అవగాహన లేకపోవడం, ఆధార్ కేంద్రాల సంఖ్య తక్కువగా ఉండడం వెరసి.. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఉదయం ఆధార్ కేంద్రం తెరిచేటప్పటికే వందలాది మంది గుమిగూడుతున్నారు. ఎముకలు కొరికే చలిలోనూ అర్ధరాత్రి ఆ కేంద్రాల బయటే నిద్రిస్తున్నారు. కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన అభయహస్తం పథకాలకు ఆధార్ కార్డును తప్పని సరి చేయడంతో కొన్ని రోజులుగా ఆధార్ కేంద్రాల

మిగతా 2లో




## లోక్‌సభ ఎన్నికల్లో ఖమ్మం నుంచే

# సోనియా పోటీ?..

టీపీసీసీ ప్రతిపాదనా? ఢిల్లీ పెద్దల వ్యూహమా?
ఖాయమంటున్న కాంగ్రెస్ వర్గాలు
తెలంగాణయే సురక్షితమన్న నమ్మకమే కారణం





హైదరాబాద్, జనవరి 7

లోక్‌సభ ఎన్నికల్లో సోనియాగాంధీ తెలంగాణ నుంచి పోటీ చేయడం దాదాపు ఖాయమైనట్టేనని ఆ పార్టీ వర్గాలు చెప్తున్నాయి. సోనియా ఇక్కడి నుంచి పోటీ చేయాలంటూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చేసిన తీర్మానాని కి కాంగ్రెస్ పెద్దలంతా సానుకూలంగానే స్పం దించినట్టు సమాచారం. సోనియా తెలంగాణ

మిగతా 2లో

# భారీ మెజారిటీలు ఉండవ్!




అమరావతి
జనవరి 07:

ఆంధ్రప్రదేశ్లో కొన్ని నెలల్లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలకు 2009 , 2014లో జరిగిన ఎన్నికలకు మధ్య చాలా సారూప్యతలు ఉన్నాయి.మొదటిసారి ప్రత్యర్థి వైయస్ రాజశేఖర్ రెడ్డి కాగా 2014 లో ఆయన తనయుడు జగన్మోహన్ రెడ్డి కావడం విశేషం. 2009లో కాంగ్రెస్ ఘన విజయం తర్వాత రాజశేఖర్ రెడ్డి మీద

మిగతా 2లో

బీహార్ రాష్ట్రం లో నిర్వహించిన సెపక్ తక్రా జాతీయ క్రీడల్లో, తెలంగాణ రాష్ట్రం కాంస్య పథకాన్ని సాధించిన జట్టు లో, మహబూబాబాద్ జిల్లా,దంతలపల్లి మండలం, దాట్ల గ్రామం లోని ఉన్నత పాఠశాల విద్యార్థి మాదేని తిరుమలేష్.





మే నెలాఖరు కల్లా సీతారామ కాలువల

# పనులు పూర్తి చేయాలి

హైదరాబాద్ జనవరి 07:

ఈ ఏడాది మే నెలాఖరు కల్లా సీతారామ కాలువల పనులు అన్నీ పూర్తి చేయాలని వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నీటి పారుదల శాఖ అధికారులకు ఆదేశించారు. ఇరిగేషన్ ప్రాజెక్టులపై సమీక్షసందర్భంగా సీతారామ పనుల పురోగతి, చేపట్టాల్సిన కార్యాచరణపై ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మంత్రి తుమ్మల పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు సాగు

మిగతా 2లో

సత్తుపల్లి, పాలేరు టన్నెల్ నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేయాలి.

సీతారామ ఎత్తిపోతల పథకంపై ఉన్నతస్థాయి సమీక్ష లో మంత్రి తుమ్మల

# మే నెలాఖరు కల్లా సీతారామ కాలువల పనులు పూర్తి చేయాలి

మొదటిపేజీ తరువాయి

నీరందించే ఉద్దేశంతో చేపట్టిన సీతారామ ప్రాజెక్టుపై సుదీర్ఘంగా సమీక్షించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరారవు మాట్లాడుతూ..పెండింగ్ లో ఉన్న సీతారామ ప్రాజెక్టు పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని మంత్రి తుమ్మల అధికారులకు ఆదేశాలుజారీ చేశారు. అనుకున్న స్థాయిలో పనుల్లో వేగం పెంచితే ఈ ఏడాదిలోనే వైరా ప్రాజెక్టు, లంకా సాగర్, ఎన్నెస్పీ ఆయకట్టులోని సుమారు లక్షా 60 వేల ఎకరాలకు సాగు నీరు అందించే విధంగా పనులు పూర్తి చేయాలి. ఇప్పటికే ప్రాజెక్టుకు సుమారు రూ.7500 కోట్లు ఖర్చు చేశారని అన్నారు. సీతారామ ప్రాజెక్ట కు సంబంధించి మూడు పంప్ హౌజ్ లు ఇప్పటికే పూర్తయ్యాయని తెలిపారు. ఏన్కూరు వద్ద లింకు కెనాల్ పనులకు టెండర్లు పూర్తి చేసి పనులు మొదలుపెట్టి వేగంగా పూర్తి చేయాలని సూచించారు. సుమారు రూ.70 కోట్లతో ఈ పనులుపూర్తి చేస్తే వచ్చే సీజన్ లోనే వైరా ప్రాజెక్టు, లంకసాగర్, బేతుపల్లి పరిధిలో ఆయకట్టుకు నీరందించే అవకాశం ఉందన్నారు. ఇటీవల గండుగులపల్లిలో జరిగిన సమావేశంలో సమీక్షించిన అంశాలను ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి మంత్రి తుమ్మల తీసుకెళ్లగా..సంబంధిత పనులను దశల వారీగా ప్రాధాన్యతను బట్టి పూర్తిచేసి మే నెలాఖరు కల్లా పూర్తి చేయాలని మంత్రి ఉత్తమ్ అధికారులను ఆదేశించారు. యాతాలకుంట భూసేకరణ పూర్తయితే సత్తుపల్లి టన్నెల్ ద్వారా లంకసాగర్, బేతుపల్లి కెనాల్ కు ఈ సీజన్ లోనే సాగునీరు అందించే అవకాశం ఉందని తుమ్మల తెలిపారు. సీతారామ కాలువల పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మే నెలాఖరు కల్లా అన్ని ప్రాంతాల్లో కాలువల నిర్మాణ పనులు పూర్తి చేయాలని సూచించారు.ఏన్కూరు వద్ద కాలువ పనులు పూర్తి చేస్తే..అక్కడి నుంచి వైరా ప్రాజెక్టుకు లింకు కెనాల్ కలిపే పనులు చేపట్టవచ్చని ..ఈ పనులకు సంబంధించి వెంటనే టెండర్లు ఆహ్వానించాలని నీటి పారుదల శాఖ అధికారులకు మంత్రి తుమ్మల సూచించారు. ఈ పనులు పూర్తయితే..సీతారామ ద్వారా నీరు ఎన్నెస్పీ ఆయకట్టుకు నీరు అందించేందుకు మార్గం సుగమం అవుతుందన్నారు. లింకు కెనాల్ పనులు పూర్తి చేస్తే..వైరా జర్వాయర్ తోపాటు లంకాసాగర్ కు నీరు ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. సత్తుపల్లి ట్రంకు కెనాల్ కు సంబంధిచి భూ సేకరణకు చెల్లించాల్సిన రూ.12కోట్లు చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. భూసేకరణ నిధులు చెల్లించి వెంటనే పనులు చేపడితే యాతాలకుంట ట్రంకు పనులు పూర్తి చేయవచ్చని సూచించారు. అదేవిధంగా పాలేరు టన్నెల్ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పాలేరు టన్నెల్ ద్వారా పాలేరు రిజర్వాయర్ కు సైతం నీరు అందించే అవకాశం ఉంటుందని అధికారులకు సూచించారు. పై పనులన్నీ పూర్తి చేస్తే వైరా రిజర్వాయర్ కింద లక్షా 60 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించవచ్చని మంత్రి తుమ్మల అభిప్రాయపడ్డారు. ఈ సమీక్ష సమావేశంలో రెవెన్యూశాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, నీటి పారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# లోక్‌సభ ఎన్నికల్లో ఖమ్మం నుంచే సోనియా పోటీ?..

నుంచి పోటీ చేయాలన్న ప్రతిపాదన ఇక్కడి నుంచి వెళ్లింది కాదని, ఢిల్లీ సూచన మేరకే తీర్మానం చేశారని చెప్తున్నారు. ఖమ్మం, మహబూబ్‌నగర్, నల్లగొండ.. స్థానాల్లో ఎక్కడి నుంచైనా పోటీ చేయాలని పీసీసీ కోరగా, ఖమ్మం నుంచి పోటీకి కాంగ్రెస్ పెద్దలు సుముఖత వ్యక్తం చేసినట్టు సమాచారం.

### తెలంగాణ నుంచే ఎందుకు?

సోనియా పోటీ చేయడానికి దేశంలోనే తెలంగాణ సురక్షితమని, అందులో ఖమ్మం మరింత సురక్షితమని కాంగ్రెస్ భావిస్తున్నది. గతంలో ఇందిరాగాంధీ మెదక్ నుంచి పోటీ చేసి, విజయం సాధించిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. ఖమ్మం నుంచి సోనియా పోటీ చేయడంతో తెలంగాణపైనే కాకుండా పొరుగు రాష్ట్రాలు ఏపీ, ఛత్తీస్‌గఢ్, కర్ణాటకపై కూడా ప్రభావం చూపుతుందని అంచనా వేస్తున్నా రు. కర్ణాటక, తెలంగాణలో ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలో ఉండగా, మొన్నటిదాకా ఛత్తీస్‌గఢ్‌లోనూ అధికారంలో ఉండేది. రాహుల్‌కూడా కేరళ నుంచే లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తుండటంతో సోనియా కూడా దక్షిణాది నుంచే పోటీ చేస్తే పార్టీకి మరింత ఊపు వస్తుందనేది ఆ పార్టీ అంచనాగా చెప్తున్నారు. ఉత్తరాది రాష్ట్రాల్లో బీజేపీ బలంగా ఉండటం, కర్ణాటక, తెలంగాణలో అధికారంలో ఉండటంతో ప్రస్తుత పరిస్థితుల్లో సోనియా పోటీ చేయడానికి తెలంగాణ అత్యంత సురక్షితమని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నట్టు చెప్తున్నారు.

### హైప్ సృష్టించే వ్యూహం?

అసెంబ్లీ ఎన్నికల్లో మాదిరిగానే లోక్‌సభ ఎన్నికల్లోనూ ఎక్కువ సీట్లు గెలుచుకునేందుకు సోనియా ఇక్కడి నుంచి బరిలోకి దించాలన్నది రాష్ట్ర నేతల వ్యూహంగా భావిస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పెద్దగా ప్రభావం చూపకపోతే భవిష్యత్‌లో పార్టీ బలహీనపడటమే కాకుండా అధికార పగ్గాలు ఇతరులకు అప్పగించే ప్రమాదం లేకపోలేదు. వీటి నుంచి గట్టెక్కడానికి కూడా సోనియాగాంధీ సెంటిమెంట్‌ను ప్రయోగిస్తున్నారనేది రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. వాస్తవానికి వయసు, ఆరోగ్యం రీత్యా సోనియాగాంధీ వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తారా? లేరా? అనే సందేహాలు కూడా ఉన్నాయి. అయినప్పటికీ రాష్ట్రం నుంచి సోనియాగాంధీ పోటీ చేస్తారన్న ప్రచారంతో హైప్ క్రియేట్ చేయడం కాంగ్రెస్ వ్యూహమని విశ్లేషకులు భావిస్తున్నారు.

### ఇక్కడి నుంచే ఎందుకు?

సోనియా ఖమ్మం ఎంచుకోవడానికి బలమైన కారణాలు ఉన్నాయని విశ్లేషిస్తున్నారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో ఖమ్మం లోక్‌సభ స్థానం పరిధిలోని భద్రాచలం మినహా మిగిలిన ఆరు స్థానాలు కాంగ్రెస్ గెలుచుకున్నది. ఇక్కడ కాంగ్రెస్‌తోపాటు కమ్యూనిస్టు పార్టీలకు కూడా పట్టు ఉన్నది. గతంలో ఇక్కడి నుంచి గెలిచిన చరిత్ర బీజేపీకి లేదు. కాంగ్రెస్ నేతృత్వంలోని 'ఇండియా' కూటమిలో వామపక్షాలు కూడా ఉండటంతో సోనియాగాంధీ గెలుపునకు పెద్దగా ఇబ్బంది ఉండదని కాంగ్రెస్ అంచనా వేస్తున్నది. ఖమ్మం నుం చి సోనియాగాంధీ పోటీ చేయని పక్షంలో పొత్తులో భాగంగా ఈ స్థానాన్ని కమ్యూనిస్టు పార్టీలు కోరే అవకాశం ఉంటుంది.
ఆ పరిస్థితి తలెత్తకుండా నివారించేందుకు కూడా సోనియాగాంధీని ఇక్కడి నుంచి బరిలోకి దించడం పీసీసీ వ్యూహం కావచ్చని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. అంతేకాకుండా ఇక్కడి నుంచి సోనియాగాంధీ పోటీ చేయని పక్షంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తన సోదరుడికి టికెట్ ఇవ్వాలని కోరుతున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్‌లో పొంగులేటిని వ్యతిరేకించే సీనియర్లు కొందరు వ్యూహాత్మకంగా సోనియాగాంధీని తెరపైకి తీసుకొచ్చి ఉంటారనే ప్రచారం జరుగుతున్నది. అటు వామపక్షాలకు, ఇటు పొంగులేటి కుటుంబానికి ఖమ్మం సీటు దక్కకుండా అడ్డుకునేందుకు సోనియాగాంధీ అభ్యర్థిత్వాన్ని తెరపైకి తీసుకొచ్చి ఉంటారని భావిస్తున్నారు.

# ఆధార్.. అవస్థ!

మొదటిపేజీ తరువాయి

వద్ద రద్దీ విపరీతంగా పెరిగింది. కాగా, విద్యాసంస్థల్లో ప్రవేశం పొందాలన్నా, ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేయాలన్నా.. ఆధార్ లేనిదే పని జరగడం లేదు. ఒకసారి ఆధార్ పొందినవారు అందులో వివరాలను మార్చుకునే అవకాశం ఉంది. గతంలో అన్ని మీసేవ కేంద్రాలు, అధీకృత ఆధార్ కేంద్రాల్లో కొత్త ఆధార్ కార్డుల జారీ, సవరణలకు అవకాశం ఉండేది. రాష్ట్రవ్యాప్తంగా అన్నిచోట్ల మీసేవ కేంద్రాలు ఉండటంతో సవరణలు అప్పటికప్పుడే జరిగిపోయేవి. అయితే, విదేశీయులు సైతం ఆధార్ పొందుతున్నారన్న ఆరోపణల నేపథ్యంలో కేంద్రం నియంత్రణ చర్యలు చేపట్టింది.

ప్రభుత్వేతర సంస్థలకు ఆధార్ సవరణ అనుమతులను రద్దుచేసింది. దీంతో మీసేవ కేంద్రాల్లో ఆధార్ సేవలు ఆగిపోయాయి. ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటు చేస్తేనే అనుమతులు ఇస్తామని కేంద్రం స్పష్టం చేసింది. ఆధార్ సవరణలకు కమీషన్ తక్కువగా ఉండటంతో ప్రభుత్వ కార్యాలయాల్లోకి వెళ్లేందుకు అత్యధికులు ఆసక్తి చూపలేదు. మూడేళ్ల క్రితం రాష్ట్రవ్యాప్తంగా 1800 ఆధార్ సవరణ కేంద్రాలు ఉండగా.. 700 మంది మాత్రమే ప్రభుత్వ కేంద్రాలకు మారారు. అయితే, చిన్నపాటి తప్పులకు ఈ కేంద్రాల అనుమతులనూ యూఐడీఏఐ రద్దు చేస్తూ పోతోంది. నిర్దేశించిన డాక్యుమెంట్లు అప్‌లోడ్ చేయలేదన్న కారణాలతో లైసెన్సులను ఏడాదిపాటు డీయాక్టివేట్ చేస్తోంది. ఇలా రాష్ట్రంలో ప్రతినెలా 25-30 ఆధార్ కేంద్రాలను తొలగిస్తుండటంతో వీటి సంఖ్య నానాటికీ తగ్గుతోంది. ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ఆధార్ సవరణలకు అందుబాటులో ఉన్న కేంద్రాలు 350లోపే ఉన్నాయి. వీటిలో దాదాపు 150వరకు జీహెచ్ఎంసీ పరిధిలోనే ఉన్నాయి. ప్రజల సౌకర్యార్థం పోస్టాఫీసులు, బ్యాంకులు, ప్రభుత్వ బడుల్లో కొన్ని ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేశారని చెబుతున్నా.. ఎక్కడా పని చేస్తున్న దాఖలాలు లేవు. నెట్‌వర్క్ సమస్యలతో రోజుకు నాలుగైదు కంటే ఎక్కువ దరఖాస్తులు తీసుకోవడం లేదు.

### రోజుకు 50-60 మందికే అవకాశం

ప్రస్తుతం ఉన్న ఆధార్ కేంద్రాల్లోనూ రోజుకు గరిష్టంగా 50-60 మందికే సవరణలు చేయగలుగుతున్నారు. దీంతో ఉదయం 10 గంటలకు కేంద్రం తెరిచేలోపే వందలాది మంది బారులుదీరుతున్నారు. పరిమిత సంఖ్యలోనే అనుమతిస్తుండడంతో పలు కేంద్రాల వద్ద గొడవలు నిత్యకృత్యంగా మారాయి. నాలుగు రోజుల క్రితం హైదరాబాద్ దోమలగూడ ఆధార్ కేంద్రంలోని ఆపరేటర్‌పై ప్రజలు దాడి చేశారు. జిల్లాల్లో భారీ రద్దీని నియంత్రించేందుకు పోలీసులు రంగంలోకి దిగాల్సిన పరిస్థితి నెలకొంది. ఇన్ని వ్యయప్రయాసలు ఎదుర్కొని ఆధార్ సవరణలకు దరఖాస్తు చేసినా.. దానిని ఆమోదిస్తారన్న గ్యారెంటీ ఉండట్లేదు. అన్ని డాక్యుమెంట్లు సమర్పించినా.. తిరస్కరణకు గురవుతున్నాయి.

### మాదాపూర్‌లో స్లాట్ బుకింగ్ రద్దు

గతంలో ప్రజల సౌకర్యార్థం మాదాపూర్, మూసారాంబాగ్ ఆధార్ కేంద్రాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని యూఐడీఏఐ ప్రవేశపెట్టింది. మూసారాంబాగ్‌లో రోజుకు 500మందికి అవకాశం ఉండగా, మాదాపూర్‌లో అత్యధికంగా 2000 మంది స్లాట్ బుక్ చేసుకునే అవకాశం ఉండేది. అయితే, ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా నెల క్రితం మాదాపూర్ కేంద్రంలో స్లాట్ బుకింగ్ విధానాన్ని అకస్మాత్తుగా రద్దు చేశారు. దీంతో అక్కడికి వెళ్లి క్యూలో నిలబడి సేవలు పొందాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఉదయం వెళ్తే సాయంత్రానికి గానీ తమ వంతు రావడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక, మూసారాంబాగ్ కేంద్రంలో స్లాట్ బుకింగ్ అవకాశం ఉన్నా.. వచ్చే 60 రోజులకు సంబంధించిన బుకింగ్‌లు ఫుల్ అయిపోయాయి.

# భారీ మెజారిటీలు ఉండవ్!

మొదటిపేజీ తరువాయి

వ్యతిరేకత జనాలలో బాగా పెరిగింది. ఆయన సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలు చేయగలిగినా, నీటి ప్రాజెక్టుల్లో జరిగిన అవినీతిపై ఆరోపణలు, బలమైన ప్రతిపక్ష మీడియా ఆయన గెలుపును కష్టం చేశాయి రాజశేఖర్ రెడ్డి ఆదిపత్యాన్ని భరించలేని సొంత పార్టీ నాయకులు కూడా ఆయనను ఒంటరి చేశారు. ఒక దశలో ఆయన ఆధ్వర్యంలో పార్టీ ఓడిపోతే బాగున్ను అని పార్టీలో చాలా మంది నాయకులు ఆశించారు. చంద్రబాబు నాయుడు అప్పటి టిఆర్ఎస్, కమ్యూనిస్టు లతో ఓ ఫ్రంట్ ఏర్పాటుచేసి ఎన్నికలలో పోరాడారు. కేవలం పది సీట్ల మెజారిటీతో రాజశేఖర్ రెడ్డి తిరిగి అధికారాన్ని కైవసం చేసుకున్నారు. 2014లో జరిగిన ఎన్నికలలో సైతం చంద్రబాబు నాయుడు బిజెపి, జన సేనలతో పొత్తు పెట్టుకొని అధికారంలోకి రాగలిగారు. బాబు అధికారంలోకి వచ్చిన 1999 2014 రెండు సందర్భాలలోనూ చంద్రబాబు బిజెపితో పొత్తులో ఉండటం గమనార్హం. విడిగా పోటీ చేసిన ప్రతిసారి తెలుగుదేశం పార్టీ గట్టిగా దెబ్బతింది. అందుకే ఈసారి కూడా చంద్రబాబు నాయుడు బిజెపితో పొత్తు కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. చివరి నిమిషంలో బిజెపి నో అంటే కాంగ్రెస్తో పొత్తు పెట్టుకోడానికి కూడా ఆయన సిద్ధంగా ఉన్నారు జగన్ పరిస్థితి కూడా పైకి చెప్తున్నంత బాగాలేదు. 175 సీట్లు గెలిచే పరిస్థితి కనిపించడం లేదని స్థానిక నాయకులు అంటున్నారు. 2009 రిపీట్ అయితే జగన్ స్వల్ప మెజార్టీతో గట్టి ఎక్కుతారు. 2014 రిపీట్ అయినా చంద్రబాబుకి కూడా వచ్చేది అంతంత మెజారిటీ మాత్రమే. 2019 తరహా భారీ విజయాలని మనం ఆశించక్కర్లేదు.

# సామాన్యుడి ఇంట్లో కేటీఆర్ లంచ్

హైదరాబాద్

తన ఇంటికి వచ్చి ఆతిథ్యం స్వీకరించాలన్న ఓ సామాన్యుడి కోరికను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు నెరవేర్చారు. హైదరాబాద్‌లోని బోరబండలో గాజుల దుకాణం నడిపే ఇబ్రహీంఖాన్ ఇంటికి కేటీఆర్ వెళ్లి కుటుంబంతో కలిసి భోజనం చేశారు. ప్రజా జీవితంలో ఇలాంటి ఆహ్వాన ఘటనలు మరింత నిబద్ధతతో ప్రజల కోసం కష్టపడేలా స్ఫూర్తినిస్తాయని కేటీఆర్ చెప్పా రు. అసలు విషయం ఏమిటంటే.. ఈ నెల 2న నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కేటీఆర్‌కు ఇబ్రహీంఖాన్ ట్విట్టర్‌లో శుభాకాంక్షలు తెలిపారు. పదేండ్లుగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాత్రి, పగలు అనే తేడా లేకుండా రాష్ట్రాభివృద్ధికి అద్భుతంగా పని చేశారని తెలిపారు. దుదదృష్టవశాత్తు బీఆర్ఎస్ ఎన్నికల్లో గెలవలేదని, ఈ ఐదేండ్ల కాలం ఒక సినిమాలో ఇంటర్వెల్ మాదిరి గడిచిపోతుందని పేర్కొన్నారు. పదేండ్లు రాష్ట్రానికి అందించిన సేవలకు తన ఇంట్లో ఆతిథ్యం స్వీకరించాలని కేటీఆర్‌ను విజ్ఞప్తి చేశారు. ఇంటికి వస్తానని ఇబ్రహీంఖాన్ ఇచ్చిన మాట మేరకు.. ఆదివారం వెళ్లారు. కేటీఆర్‌కు ఇబ్రహీంఖాన్ కుటుంబ సమేతంగా స్వాగతం పలికారు. ఖాన్ కుటుంబసభ్యులతో కలిసి కేటీఆర్ భోజనం చేశారు. దివ్యాంగులైన తన పిల్లలకు అసరా పెన్షన్ అందించాల్సిందిగా గతంలో ట్విట్టర్‌లో విజ్ఞప్తి చేస్తే వెంటనే కేటీఆర్ కార్యాలయం స్పందించి ఫించన్ మంజూరు చేయించిన విషయాన్ని కుటుం బం గుర్తుచేసి సంతోషాన్ని వ్యక్తం చేసింది.

### ఇంటికి ఆహ్వానించడం సంతోషం

ఇబ్రహీంఖాన్ కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న కేటీఆర్ తనకు ఆతిథ్యం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇబ్రహీంఖాన్ పిల్లలకు చెవుడు, మూగ ఉన్నందున వారికి అవసరమైన చికిత్స ఖర్చులు అందిస్తానని భరోసా ఇచ్చారు. ఒక సాధారణ పౌరుడు తమ ప్రభుత్వ సేవలకు గుర్తింపుగా తన ఇంటికి ఆహ్వానించడం తనకు అత్యంత సంతోషాన్ని ఇచ్చిందని కేటీఆర్ తెలిపారు. కేటీఆర్ వెంట ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ ఉన్నారు. కేటీఆర్ కోసం ప్రజలు, అభిమానులు, కార్యకర్తలు అక్కడ పెద్దసంఖ్యలో గుమిగూడారు.

# పెరుగుతున్న కొవిడ్ ముప్పు..!

40దేశాలకు విస్తరించిన జేఎన్.1 వేరియంట్..!


ప్రపంచవ్యాప్తంగా మరోసారి కరోనా ముప్పు పెరుగుతున్నది. ఒమిక్రాన్ సబ్ వేరియంట్ జేఎన్.1 కారణంగా కొత్త కేసులు రికార్డవుతున్నాయి. దాదాపు నెలన్నరలోనే వేరియంట్ దాదాపు 41 దేశాలకు విస్తరించింది. సింగపూర్, అమెరికా పాటు పలు దేశాల్లోనూ కేసులు పెరుగుతున్నాయి. మరో వైపు చైనాలో కొవిడ్ కారణంగా మరణాలు పెరుగుతున్నట్లుగా పలు నివేదికలు పేర్కొన్నాయి. భారత్‌లో కొవిడ్‌ను పరిశీలిస్తే.. రోజువారీ కేసులు పెరుగుతున్నాయి. కేంద్ర ఆరోగ్యమంత్రిత్వ శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. 24 గంటల్లో 756 కొత్త కేసులు రికార్డవగా.. ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య 4,049కి పెరిగింది. అయితే, జేఎన్.1 వేరియంట్‌ను తేలిగ్గా తీసుకోవద్దని.. భవిష్యత్‌కు సంబంధించిన ప్రమాదకరమైన సంకేతాలను పంపుతుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

జేఎన్.1 వేరియంట్‌పై ఆందోళన..

గత నాలుగు సంవత్సరాలుగా అందరూ కొవిడ్‌కు అలవాటు పడ్డారు. టీకా, రోగనిరోధక శక్తి కారణంగా కొత్త వేరియంట్లతో ఇన్‌ఫెక్షన్, తీవ్రమైన వ్యాధుల ప్రమాదం ఇప్పుడు గణనీయంగా తగ్గిందని కరోనాపై అధ్యయనం చేస్తున్న పరిశోధకులు పేర్కొంటున్నారు. కానీ, జేఎన్.1 వేరియంట్ స్వభావం నిపుణులను మరోసారి ఆందోళనకు గురి చేస్తున్నది. ఇది ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న వేగాన్ని పరిగణలోకి తీసుకుంటే.. భవిష్యత్‌లో ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. వైరస్ ఇదే వేగంతో కొనసాగితే రెండు తీవ్రమైన పరిణామాలను కలిగిస్తుందని పేర్కొంటున్నారు. మొదటగా ప్రజలు కరోనా మహమ్మారిపై మరింత కాలం పాటు కొనసాగించాల్సి రానుండగా.. రెండోది కొత్త వేరియంట్లు పుట్టుకు వచ్చేందుకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించే అవకాశం ఉందని చెబుతున్నారు.

భిన్నంగా ఒమిక్రాన్..

2021 చివరిలో కరోనా డెల్టా వేరియంట్ తర్వాత మరో కొత్త వేరియంట్ వెలుగులోకి వచ్చింది. ఆ తర్వాత విపరీతంగా కేసులు పెరిగాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆ వేరియంట్‌కు 'ఒమిక్రాన్'గా నామకరణం చేసింది. ఒమిక్రాన్‌లో 30 కంటే ఎక్కువ ఉత్పరివర్తనాలు ఉండగా.. అసలు వైరస్ కంటే భిన్నంగా కనిపించింది. ఈ రూపాంతరం రెండు సంవత్సరాల దాటినా నిరంతరం పరివర్తన చెందుతూ వస్తున్నది. ప్రస్తుతం రూపం మారి జేఎన్.1 మారిందని నిపుణులు పేర్కొంటున్నారు. కొత్త ఉత్పరివర్తనాలు ఒకటి, రెండు చిన్న ఉత్పరివర్తనలు మాత్రమే ఒకదానికొకటి భిన్నంగా ఉంటాయని.. కానీ ఒమిక్రాన్‌లో 30 కంటే ఎక్కువగా భిన్నంగా కనిపించాయి. ఒరిజినల్ కరోనాతో పోలిస్తే ఒమిక్రాన్ జన్యుపరంగా భిన్నంగా ఉంటుందని నిపుణులు పేర్కొన్నారు.



అప్రమత్తంగా ఉండాలన్న నిపుణులు..

జేఎన్.1 వేరియంట్ తీవ్రమైన రూపాంతరమని.. ప్రతి అంశంలో గేమ్ ఛేంజర్‌గా ఉంటుందని నిపుణులు పేర్కొన్నారు. కాలిఫోర్నియాలోని స్క్రిప్స్ రీసెర్చ్ ట్రాన్స్‌లేషనల్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్, కరోనా వైరస్‌పై నిరంతరం పరిశోధన చేస్తున్న శాస్త్రవేత్త డాక్టర్ ఎరిక్ టోపోల్ మాట్లాడుతూ.. వేరియంట్ మరో వేవ్‌కు కారణయ్యే తీవ్రమైన వైవిధ్యమైందని.. దీనిపై ప్రజలు అప్రమత్తం చేయాలన్నారు. వేరియంట్ కారణంగా ఆసుపత్రుల్లో గతంలో మాదిరిగా రద్దీ ఎక్కువగా ఉండకపోయే.. మరిన్ని కొత్త వేరియంట్‌లు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. మిన్నెసోటా విశ్వవిద్యాలయంలోని సెంటర్ ఫర్ ఇన్ఫెక్షియస్ డిసీజ్ రీసెర్చ్ అండ్ పాలసీ (%జ×ఐ=ూూ%) డైరెక్టర్ డాక్టర్ మైఖేల్ ఓస్టెర్‌హోమ్ మాట్లాడుతూ.. కొత్త వేరియంట్ కారణంగా ఇన్‌ఫెక్షన్ వేగం పెరుగుతోందన్నారు. కొత్త వేరియంట్ల అభివృద్ధి దారి తీస్తుందన్నారు. కరోనా ఇంకా ముగియలేదని సూచిస్తుందన్నారు.

## పార్లమెంటు ఎన్నికల్లో అలాంటి పొరపాట్లు జరగనివ్వం: కేటీఆర్



హైదరాబాద్: ప్రజల్లో కేసీఆర్‌పై అభిమానం ఏమాత్రం చెక్కు చెదరలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓట్లేసిన వాళ్లు కూడా సీఎం కానందుకు బాధపడుతున్నారని చెప్పారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో జరిగిన జహీరాబాద్ పార్లమెంట్ సన్నాహక సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. 2014 ఎన్నికల్లో అనివార్యంగా ఒంటరిగా పోటీ చేశామని, అప్పుడు సంస్థాగతంగా పార్టీ గట్టిగాలేకపోయినా ప్రజలు దీవించారని గుర్తుచేశారు.

ఈసారి 119 సీట్లలో 39 సీట్లు గెలిచామని, ఇది చిన్న సంఖ్య ఏమీ కాదని కేటీఆర్ అన్నారు. మూడింట ఒక వంతు సీట్లు గెలిచామని చెప్పారు. జుక్కల్‌లో షిండే ఓడిపోతారని అస్సలు ఊహించలేదని, కేవలం 11 వందల ఓట్లతో ఆయన ఓడిపోయారని పేర్కొన్నారు. నారాయణ్ ఖేడ్ నుంచి వచ్చిన కాంగ్రెస్ నేత జుక్కల్‌లో గెలిచారన్నారు. ఇలాంటి విచిత్రాలు చాలా జరిగాయన్నారు. దళిత బంధు పథకాన్ని నిజాం సాగర్ మండలం మొత్తం ఇచ్చినా మిగతా వర్గాలు బీఆర్ఎస్‌కు ఓట్లు వేయలేదని చెప్పారు.

ఒకరికి సాయం అందితే మరొకరు ఈర్ష పడేలా సమాజం తయారైందని కేటీఆర్ పేర్కొన్నారు. 'బంధు' పథకాల ప్రభావం బీఆర్ఎస్‌పై పడిందని చెప్పారు. గతంలో పాలకులు తెలంగాణ అనే పదాన్నే నిషేధించారని గుర్తుచేశారు. తెలంగాణ కోసం కడుపు చించుకుని కొట్లాడేది బీఆర్ఎస్ మాత్రమేనని అన్నారు. బీఆర్ఎస్ బలంగా లేకపోతే తెలంగాణ పదాన్ని మాయం చేసేందుకు పార్టీలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. నెల రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం అప్రతిష్ట మూటగట్టుకుందని విమర్శించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు అప్పుడే నిరసన సెగలు మొదలయ్యాయన్నారు. అప్పుల బూచీ చూపించి హామీల నుంచి తప్పించుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

పార్లమెంట్ ఎన్నికల్లో త్రిముఖ పోరు జరుగనుందని, ఈ మూడు ముక్కలాటలో మనకే పరిస్థితులు అనుకూలంగా ఉంటాయని కేటీఆర్ చెప్పారు. కేసీఆర్ పట్ల సానుభూతి, కాంగ్రెస్‌కు దూరమైన వర్గాలు పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయానికి బాటలు వేస్తాయన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో సిట్టింగులను మార్చి ఉంటే బాగుండేదనే అభిప్రాయం బలంగా ఉందని తెలిపారు. పార్లమెంటు ఎన్నికల్లో అలాంటి పొరపాట్లు జరగనివ్వమని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక తిరోగమన చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. బీఆర్ఎస్ సర్కారు తెచ్చిన పథకాలను రద్దు చేస్తున్నదని విమర్శించారు.

వచ్చే ఎన్నికల్లో జహీరాబాద్ పార్లమెంట్ సీటును బీఆర్ఎస్ కచ్చితంగా గెలుస్తుందని ధీమా వ్యక్తంచేశారు. పార్టీ అన్నపుడు ఎత్తులు పల్లాలు తప్పవన్నారు. 2009లో కేవలం 10 అసెంబ్లీ సీట్లే గెలిచామని, కేసీఆర్ దీక్షతో ఆరు నెలల్లోనే పరిస్థితి మారిందని గుర్తుచేశారు. 1985-89 మధ్య జరిగిన ఎన్నికల్లో ఎన్టీఆర్ ఎన్నో మంచి పథకాలు తెచ్చినా ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో ఓడిపోయారని తెలిపారు. మొన్న కాంగ్రెస్‌కు ఓటేసిన వాళ్ళు పునారాలోచనలో పడ్డారని అన్నారు. కాంగ్రెస్ 420 హామీలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి ఒత్తిడి పెంచుదామన్నారు.

## 40 కోట్లతో భారీ హైడ్రాలిక్ ఫైర్ ఫైటర్



### 6 కోట్లతో ఫైర్ ఫైటింగ్ రోబో కొనుగోలు.. ప్రతిపాదనలు సిద్ధం చేసిన అగ్నిమాపకశాఖ

హైదరాబాద్, జనవరి 7 : తెలంగాణ అగ్నిమాపక శాఖ మరింత బలోపేతం కానున్నది. ఈ ఏడాది చివరిలోగా రూ.73.41 కోట్లు వెచ్చించి పలు అగ్నిమాపక యంత్రాలను సమకూర్చుకోనున్నది. 15వ ఆర్థిక సంఘం నుంచి రాష్ట్ర ఎస్డీఆర్ఎఫ్‌కు రూ.190.14 కోట్ల నిధులు రావల్సి ఉన్నది. ఇందులో తొలి విడతగా విడుదలయ్యే రూ.73.41 కోట్లతో కొత్త వాహనాలను కొనుగోలు చేసేందుకు కేంద్ర హోంశాఖకు ప్రతిపాదనలు పంపినట్టు ఫైర్ డీజీ వై నాగిరెడ్డి వెల్లడించారు. బహుళ అంతస్థుల భవనాల్లో ప్రమాదాల్లో చిక్కుకున్నవారిని రక్షించేందుకు దాదాపు రూ.40 కోట్ల వ్యయంతో 104 మీటర్ల ఎత్తయిన హైడ్రాలిక్ ఫైర్ ఫైటర్‌ను కొనుగోలు చేయనున్నట్టు తెలిపారు. పారిశ్రామికవాడల్లో అగ్నిప్రమాదాలు, కెమికల్ బ్లాస్ట్‌లు జరిగినప్పుడు నష్టాన్ని నిరోధించడంలో అగ్నిమాపక సిబ్బందికి ఎదురవుతున్న సమస్యలకు పరిష్కారంగా రూ.6 కోట్లతో ఫైర్ ఫైటింగ్ రోబోను కొనుగోలు చేయనున్నట్టు చెప్పారు. వీటితోపాటు 18 వాటర్ టెండర్లు, 18 మిస్ట్ మినీ వాటర్ టెండర్లు, 18 థర్మల్ ఇమేజింగ్ కెమెరాలు, 18 పోర్టబుల్ పంపులు తదితర యంత్రాలను కొనుగోలు చేయనున్నట్టు వివరించారు. రెండో విడతలో కేంద్రం నుంచి విడుదలయ్యే రూ.66.56 కోట్లతో 68 మీటర్ల ఎత్తు వరకు వెళ్లగలిగే టర్న్ టేబుల్ ల్యాడర్‌తోపాటు పలు ఇతర పరికరాలను కొనుగోలు చేయనున్నట్టు తెలిపారు.

## ప్రపంచ ఆరోగ్య సలహాదారుగా ఖమ్మం జిల్లా వాసి



ఖమ్మం జిల్లా జనవరి 07ఖమ్మం పట్టణవాసికి అరుదైన గౌరవం దక్కింది. నగరానికి చెందిన ఐఏఎస్ అధికారి అడపా కార్తీక్ ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆసియా విభాగంలో సలహాదారుగా నియ మితులయ్యారు.ఎంబీబీఎస్ పూర్తి చేసిన కార్తీక్ 2007లో ఐఏఎస్ టాపర్‌గా నిలిచారు. అనంతరం పంజాబ్ కేడర్‌కు వెళ్లి అంచెలంచెలుగా ఎదిగారు.. ప్రస్తుతం అక్కడే ఆరోగ్యశాఖ ప్రత్యేక కార్యదర్శి హోదాలో విధులు నిర్వహిస్తున్నారు.

ఉద్యోగం చేస్తున్న సమ యంలోనే అమెరికాలోని నార్త్ కరోలినా విశ్వవిద్యాల యంలో క్యాన్సర్ నిర్మూలన అంశంపై పీహెచ్‌డీ పూర్తి చేశారు. ప్రస్తుతం ఢిల్లీ లోని సౌత్ బ్లాక్‌లో ఉన్న ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రాంతీయ కార్యాలయంలో రెండేళ్ల పాటు సలహాదారుగా బాధ్యతలు తీసుకోను న్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సలహాదారుగా కార్తీక్ నియామకం పట్ల అతని బంధువులు, ఖమ్మం జిల్లా వాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు

## ప్రజాపాలనపై నేడు సీఎం రివ్యూ

### మంత్రులు హాజరుకావాలని పిలుపు
### నెల రోజుల ప్రభుత్వ పాలనపై చర్చ
### నెలాఖరులోగా రాయితీ సిలిండర్
### ప్రజల నుంచి 1.25 కోట్ల దరఖాస్తులు
### 17లోగా డాటా ఎంట్రీకి ఆదేశం

హైదరాబాద్, జనవరి 7 ప్రజాపాలన దరఖాస్తులపై సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించనున్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార, మంత్రులు, సీఎస్ శాంతికుమారితో పాటు వివిధ శాఖల ప్రత్యేక ప్రధాన, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, ఉమ్మడి జిల్లాల నోడల్ అధికారులు, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (సీజీజీ) డైరెక్టర్ జనరల్, జీహెచ్ఎంసీ కమిషనర్ తదితర ఉన్నతాధికారులు హాజరవుతారు. ఈ సందర్భంగా ప్రజాపాలనపై ప్రత్యేకంగా రూపొందించిన వెబ్‌సైట్ %జూతీఖయిఖజూఖశ్రీఖఅఖ్.వశ్రీఖఅస్త్రుఖుఅఖ.స్త్రశీజ.అఅ%ను సీఎం ప్రారంభిస్తారు. కాంగ్రెస్ నెల రోజులు పాలనపై శాఖల వారీగా తీసుకున్న నిర్ణయా లు, ఫలితాలను ఈ సమావేశంలో చర్చిస్తారు.

తక్కువ ఖర్చయ్యే రాయితీకే ప్రాధాన్యం

కాంగ్రెస్ ఐదు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తున్న ప్రభుత్వం ఈ నెలాఖరు నాటికి మరో గ్యారెంటీని ప్రారంభించాలని యోచిస్తున్నది. ఈ నేపథ్యంలో ప్రస్తుత ఆర్థిక వనరులను దృష్టిలో పెట్టుకుని తక్కువ ఖర్చుతో ప్రజలకు ఎక్కువ ప్రయోజనం కలిగే లా ఒకదానిని ఎంపిక చేసే అంశం పై మంత్రుల బృందం చర్చిస్తుంది. ఇటీవల ఆరోగ్యశ్రీ పరిధిని 10 లక్షలకు పెంచింది. ఈ హామీని నెరవేర్చడం వల్ల ప్రభుత్వంపై ఇప్పటికప్పుడు పడే ఆర్థికభారం పెద్దగా ఉండదు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కూడా ఇంచుమించు ఇలాంటిదే.

ఈ నేపథ్యంలో తక్కువ ఆర్థికభారం పడేలా రూ. 500 గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేయాలని ప్రాథమికంగా ఓ నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. ఈ పథకం అమలు చేయడం ద్వారా ప్రభుత్వంపై నెలకు రూ.350 కోట్ల భారం మాత్రమే పడుతుంది. రాయితీని నేరుగా లబ్ధిదారుల ఖాతాలో వేయాలా? లేదంటే, కంపెనీకి చెల్లించాలా? అన్న విషయమై మంత్రుల బృందం నిర్ణయం తీసుకోనుంది. కేంద్రం ఇటీవల వెల్లడించిన గణాంకాల ప్రకారం 2022-23లో తెలంగాణలో 6.67 కోట్ల గృహ వినియోగ సిలిండర్లు బుక్ అయ్యాయి. ఈ లెక్కన ఒక్కో కుటుంబం సగటున ఏడాదికి ఆరు సిలిండర్లు వినియోగిస్తున్నట్టు లెక్క. ఈ నేపథ్యంలో రాయితీని ఆరు సిలిండర్లకు పరిమితం చేయాలని యోచిస్తున్నట్టు సమాచారం.

అత్యధిక దరఖాస్తులు హైదరాబాద్ నుంచే

ప్రజాపాలనకు సంబంధించి పది రోజుల్లో 1,25,84,383 దరఖాస్తులు అందినట్టు అధికారులు తెలిపారు. వీటిలో ఐదు గ్యారెంటీలకు 1,05,91,636 దరఖాస్తులు రాగా, ఇతర అభ్యర్థన కోసం 19,92,747 వచ్చాయి. ఒక్క హైదరాబాద్ నుంచే 13.7 లక్షల దరఖాస్తులు వచ్చాయి. 16,392 గ్రామ పంచాయితీలు, 710 మున్సిపల్ వార్డుల్లో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. దరఖాస్తుల డాటాఎంట్రీని ఈ నెల 17లోగా పూర్తిచేయాలని కలెక్టర్లను ప్రభుత్వం ఆదేశించింది.



# ఆధార్.. అవస్థ!

మాదాపూర్‌లో స్లాట్ బుకింగ్ రద్దు




## సవరణలకు రోజుల తరబడి పాట్లు
## గతంలో రాష్ట్రంలో 1800 సెంటర్లు
## ప్రస్తుతం 350 కన్నా తక్కువే
## వాటిలో రోజుకు 50-60 టోకెన్లే
## అర్ధరాత్రి నుంచే ప్రజల బారులు
## ఇదివరకు మీ సేవల్లో మార్పులు
## మూడేళ్ల క్రితం నిలిపివేసిన కేంద్రం
## ప్రభుత్వ ఆఫీసుల్లోనే అవకాశం
## సెంటర్లు పెంచాలన్నా.. విముఖత
## తీవ్ర ఇబ్బందులు పడుతున్న జనం
## అభయహస్తం'తో సమస్య జటిలం




హైదరాబాద్, జనవరి 7: ఆధార్ కార్డులో చిరునామా మార్చాలి.. పేరులో దొర్లిన చిన్న తప్పును సవరించాలి.. ఇతర డాక్యుమెంట్లలో ఉన్న విధంగా పుట్టిన తేదీ సరి చేయాలి.. సాధారణంగానైతే ఇందుకు పెద్దగా సమయం పట్టదు. అధీకృత ఆధార్ కేంద్రానికి వెళ్తే ఒక గంటలోనే పూర్తవుద్ది. ఆన్‌లైన్‌లో అయితే అంతకంటే తక్కువ సమయమే పడుతుంది. కానీ, ఆన్‌లైన్‌పై ఎక్కువ మందికి అవగాహన లేకపోవడం, ఆధార్ కేంద్రాల సంఖ్య తక్కువగా ఉండడం వెరసి.. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఉదయం ఆధార్ కేంద్రం తెరిచేటప్పటికే వందలాది మంది గుమిగూడుతున్నారు. ఎముకలు కొరికే చలిలోనూ అర్ధరాత్రి ఆ కేంద్రాల బయటే నిద్రిస్తున్నారు. కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన అభయహస్తం పథకాలకు ఆధార్ కార్డును తప్పని సరి చేయడంతో కొన్ని రోజులుగా ఆధార్ కేంద్రాల వద్ద రద్దీ విపరీతంగా పెరిగింది. కాగా, విద్యాసంస్థల్లో ప్రవేశం పొందాలన్నా, ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేయాలన్నా.. ఆధార్ లేనిదే పని జరగడం లేదు. ఒకసారి ఆధార్ పొందినవారు అందులో వివరాలను మార్చుకునే అవకాశం ఉంది. గతంలో అన్ని మీసేవ కేంద్రాలు, అధీకృత ఆధార్ కేంద్రాల్లో కొత్త ఆధార్ కార్డుల జారీ, సవరణలకు అవకాశం ఉండేది. రాష్ట్రవ్యాప్తంగా అన్నిచోట్ల మీసేవ కేంద్రాలు ఉండటంతో సవరణలు అప్పటికప్పుడే జరిగిపోయేవి. అయితే, విదేశీయులు సైతం ఆధార్ పొందుతున్నారన్న ఆరోపణల నేపథ్యంలో కేంద్రం నియంత్రణ చర్యలు చేపట్టింది.

ప్రభుత్వేతర సంస్థలకు ఆధార్ సవరణ అనుమతులను రద్దుచేసింది. దీంతో మీసేవ కేంద్రాల్లో ఆధార్ సేవలు ఆగిపోయాయి. ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటు చేస్తేనే అనుమతులు ఇస్తామని కేంద్రం స్పష్టం చేసింది. ఆధార్ సవరణలకు కమీషన్ తక్కువగా ఉండటంతో ప్రభుత్వ కార్యాలయాల్లోకి వెళ్లేందుకు అత్యధికులు ఆసక్తి చూపలేదు. మూడేళ్ల క్రితం రాష్ట్రవ్యాప్తంగా 1800 ఆధార్ సవరణ కేంద్రాలు ఉండగా.. 700 మంది మాత్రమే ప్రభుత్వ కేంద్రాలకు మారారు. అయితే, చిన్నపాటి తప్పులకు ఈ కేంద్రాల అనుమతులనూ యూఐడీఏఐ రద్దు చేస్తూ పోతోంది. నిర్దేశించిన డాక్యుమెంట్లు అప్‌లోడ్ చేయలేదన్న కారణాలతో లైసెన్సులను ఏడాదిపాటు డీయాక్టివేట్ చేస్తోంది. ఇలా రాష్ట్రంలో ప్రతినెలా 25-30 ఆధార్ కేంద్రాలను తొలగిస్తుండటంతో వీటి సంఖ్య నానాటికీ తగ్గుతోంది. ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ఆధార్ సవరణలకు అందుబాటులో ఉన్న కేంద్రాలు 350లోపే ఉన్నాయి. వీటిలో దాదాపు 150వరకు జీహెచ్ఎంసీ పరిధిలోనే ఉన్నాయి. ప్రజల సౌకర్యార్థం పోస్టాఫీసులు, బ్యాంకులు, ప్రభుత్వ బడుల్లో కొన్ని ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేశారని చెబుతున్నా.. ఎక్కడా పని చేస్తున్న దాఖలాలు లేవు. నెట్‌వర్క్ సమస్యలతో రోజుకు నాలుగైదు కంటే ఎక్కువ దరఖాస్తులు తీసుకోవడం లేదు.

### రోజుకు 50-60 మందికే అవకాశం

ప్రస్తుతం ఉన్న ఆధార్ కేంద్రాల్లోనూ రోజుకు గరిష్టంగా 50-60 మందికే సవరణలు చేయగలుగుతున్నారు. దీంతో ఉదయం 10 గంటలకు కేంద్రం తెరిచేలోపే వందలాది మంది బారులుదీరుతున్నారు. పరిమిత సంఖ్యలోనే అనుమతిస్తుండడంతో పలు కేంద్రాల వద్ద గొడవలు నిత్యకృత్యంగా మారాయి. నాలుగు రోజుల క్రితం హైదరాబాద్ దోమలగూడ ఆధార్ కేంద్రంలోని ఆపరేటర్‌పై ప్రజలు దాడి చేశారు. జిల్లాల్లో భారీ రద్దీని నియంత్రించేందుకు పోలీసులు రంగంలోకి దిగాల్సిన పరిస్థితి నెలకొంది. ఇన్ని వ్యయప్రయాసలు ఎదుర్కొని ఆధార్ సవరణలకు దరఖాస్తు చేసినా.. దానిని ఆమోదిస్తారన్న గ్యారెంటీ ఉండట్లేదు. అన్ని డాక్యుమెంట్లు సమర్పించినా.. తిరస్కరణకు గురవుతున్నాయి.

గతంలో ప్రజల సౌకర్యార్థం మాదాపూర్, మూసారాంబాగ్ ఆధార్ కేంద్రాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని యూఐడీఏఐ ప్రవేశపెట్టింది. మూసారాంబాగ్‌లో రోజుకు 500మందికి అవకాశం ఉండగా, మాదాపూర్‌లో అత్యధికంగా 2000 మంది స్లాట్ బుక్ చేసుకునే అవకాశం ఉండేది. అయితే, ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా నెల క్రితం మాదాపూర్ కేంద్రంలో స్లాట్ బుకింగ్ విధానాన్ని అకస్మాత్తుగా రద్దు చేశారు. దీంతో అక్కడికి వెళ్లి క్యూలో నిలబడి సేవలు పొందాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఉదయం వెళ్తే సాయంత్రానికి గానీ తమ వంతు రావడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక, మూసారాంబాగ్ కేంద్రంలో స్లాట్ బుకింగ్ అవకాశం ఉన్నా.. వచ్చే 60 రోజులకు సంబంధించిన బుకింగ్‌లు ఫుల్ అయిపోయాయి. వాస్తవానికి మీసేవ కేంద్రాల నుంచి ఆధార్ సేవలను తొలగిస్తూ మూడేళ్ల క్రితం కేంద్రం నిర్ణయం తీసుకుంది. అప్పటి నుంచే మిగతా కేంద్రాల వద్ద రద్దీ పెరిగిపోయింది. ఆధార్ కేంద్రాలను పెంచాలని, మరిన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆధార్ కేంద్రాలను నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని రెండేళ్ల క్రితం రాష్ట్రం కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. కానీ.. కేంద్రం నుంచి ఎలాంటి స్పందన రాలేదు.

### హైకోర్టు తీర్పుతో కాస్త ఊరట

రాష్ట్రంలో ఆధార్ సేవలు అందిస్తున్న కేంద్రాలు ఇప్పటికే తక్కువ ఉండగా, పలు తప్పులు చేశారన్న కారణంగా ప్రతి నెలా కొన్ని కేంద్రాలను యూఐడీఏఐ రద్దు చేస్తూ పోతోంది. ఆధార్ కేంద్రాల్లో పని చేసే ఆపరేటర్లకు యూఐడీఏఐ ప్రత్యేక బయోమెట్రిక్ సాఫ్ట్‌వేర్ యాక్టివేట్ చేస్తుంది. దాని ఆధారంగానే ఆధార్‌లో సవరణకు అవకాశం ఉంటుంది. అయితే, సదరు ఆపరేటర్ ఉద్యోగం మానేస్తే మరో ఆపరేటర్‌కు బయోమెట్రిక్ యాక్టివేషన్ చేయడం లేదు. అలాగే, ఆయా కేంద్రాల్లోని డెస్క్‌టాప్, ల్యాప్‌టాపలకు యూఐడీఏఐ ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ఇన్‌స్టాల్ చేస్తుంది. ఒక వేళ అవి మరమ్మతుకు గురైతే.. మరో డెస్క్‌టాప్ లేదా ల్యాప్‌టాపకు సాఫ్ట్‌వేర్ మార్చడం లేదు. ఇలా.. ఏడాది కాలంలో 400 కేంద్రాల అనుమతులను యూఐడీఏఐ రద్దు చేసింది. దీనిపై మీసేవ నిర్వాహకులు హైకోర్టును ఆశ్రయించగా.. గత నెలలో సానుకూలంగా తీర్పువచ్చింది. సిస్టమ్, ఆపరేటర్ మార్పు కారణంగా రద్దుచేసిన లైసెన్సులను పునరుద్ధరించాలన్న ఆదేశాలతో గత నెలలో 50-60కేంద్రాలు అందుబాటులోకి వచ్చాయి. త్వరలో మరిన్ని అందుబాటులోకి వచ్చే అవకాశాలున్నాయి.

# కర్ణాటక సర్కారులో ముసలం!



## జార్కిహొళి నివాసంలో దళిత నేతల సమావేశం
## మరిన్ని డిప్యూటీ సీఎం పదవులకు నేతల పట్టు
## డిప్యూటీ సీఎం డీకేకు చెక్ పెట్టేందుకు ఎత్తులు
## సీఎం పదవి కోసం డీకే ఇప్పటి నుంచే స్కెచ్
## లోక్‌సభ ఎన్నికల్లో భారీ విజయంపై కన్ను
## ఇదే అదనుగా బలోపేతం అవుతున్న బీజేపీ, జేడీఎస్

బెంగళూరు, జనవరి 7: కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వంలో అంతర్గత వర్గపోరు తారస్థాయికి చేరింది. సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తమతమ వర్గాల ఆధిపత్యం కోసం తీవ్రస్థాయిలో పోటీ పడుతున్నారు. ఒకరి ఒకరు చెక్ పెట్టుకొనేందుకు ఎత్తులు పై ఎత్తులు వేస్తున్నారు. డీకే శివకుమార్‌పై నమోదైన అవినీతి కేసుల్లో సీబీఐ విచారణకు అనుమతి నిరాకరిస్తూ ఇటీవల కర్ణాటక ప్రభుత్వం నిర్ణయం తీసుకొన్నది.

%ఎఱఅవశీ౹ాశ్రీఖఎవతీ అం శ్రీశ్రీఖఎఱఅస్త్ర.
౹ాఖబంవఖఅఎబ్వ
ఖీబశ్రీశ్రీంఎతీవవఅ
%ఈ సందర్భంగా ప్రభుత్వ పెద్దలకు విందు కార్యక్రమం జరిగింది. ఈ సమావేశానికి దళిత, వెనుకబడిన వర్గాల్లోని బలమైన నేతలైన మంత్రులు జీ పరమేశ్వర, సతీశ్ జార్కిహొళి, కేఎన్ రాజన్న, హెచ్‌సీ మహదేవప్ప, కేహెచ్ మునియప్ప తదితరులు హాజరయ్యారు. జార్కిహొళి నివాసంలో జరిగిన ఈ విందు అనంతరం పలువురు మంత్రులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇంకా కనీసం మూడు డిప్యూటీ సీఎం పదవులు ఏర్పాటుచేయాలని అధిష్ఠానాన్ని డిమాండ్ చేశారు.

మరిన్ని డిప్యూటీ సీఎం పోస్టులను సృష్టించటంలో తప్పులేదని సీఎం సిద్ధరామయ్యకు అత్యంత సన్నిహిదుతు, దళిత నేత మహదేవప్ప తెలిపారు. సామాజికవర్గం ప్రాతిపదికగా కాకుండా ప్రజల్లో బలం, పార్టీలో సీనియార్టీని బట్టి ఆ పదవులు ఇవ్వాలని సూచించారు. గత పార్లమెంటు ఎన్నికల్లో మాజీ ప్రధాని హెచ్‌డీ దేవేగౌడను ఓడించిన ప్రస్తుత మంత్రి కేఎన్ రాజన్న కూడా భిన్న సామాజికవర్గాల నేతలకు డిప్యూటీ సీఎం పదవులు ఇవ్వాలని పార్టీ హైకమాండ్‌కు సూచించారు. కర్ణాటక పీసీసీ చీఫ్, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ఆధిపత్యాన్ని దెబ్బకొట్టేందుకు సీఎం ప్రోద్బలంతోనే మంత్రులు ఇలాంటి డిమాండ్లు చేస్తున్నారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

### డీకే కౌంటర్

సిద్ధరామయ్య వ్యూహానికి డీకే శివకుమార్ ప్రతివ్యూహం పన్నుతున్నట్టు సమాచారం. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కనీసం 15 ఎంపీ స్థానాలు గెలిపించటం ద్వారా.. సీఎం పదవికి మరింత దగ్గర కావాలని భావిస్తున్నట్టు తెలిసింది. తన ఆధ్వర్యంలో లోక్‌సభ ఎన్నికల్లో భారీ విజయం సాధిస్తే సీఎం పదవి కోసం అధిష్ఠానంపై ఒత్తిడి పెంచవచ్చని ఆయన భావిస్తున్నట్టు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

### అనుకూలంగా మార్చుకునేందుకు విపక్షం వ్యూహాలు

కాంగ్రెస్‌లో ముదిరిన వర్గపోరును తమకు అనుకూలంగా మార్చుకోవాలని ప్రతిపక్ష బీజేపీ, జేడీఎస్ చూస్తున్నాయి. లోక్‌సభ ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలని ఈ రెండు పార్టీలు ఇప్పటికే నిర్ణయించాయి. రాష్ట్రంలో కాంగ్రెస్‌ను ఓడించటమే తమ లక్ష్యమని మాజీ ప్రధాని దేవెగౌడ ఇటీవల ప్రకటించారు. బీజేపీతో సీట్ల సర్దుబాటు అంశం ప్రధానం కాదని, కాంగ్రెస్‌ను మట్టికరిపించటమే ముఖ్యమని పేర్కొన్నారు. దీంతో కర్ణాటక రాజకీయాల్లో ఒక్కసారిగా వేడి పెరిగింది.

# జిల్లాలో ఘోరం

## నిర్మిస్తుండగా కూలీన చర్చి..నలుగురు మృతి

సంగారెడ్డి, జనవరి 7 సంగారెడ్డి జిల్లా కోహీర్ లో ప్రమాదం, నిర్మాణంలో ఉన్న ఓ చర్చి కుప్పకూలింది. ఈ ఘటనలో ఆరుగురు శిథిలాల కింద చిక్కుకోగా అందులో ఇద్దరు పరిస్థితి విషమంగా ఉంది.తీవ్ర గాయాలైన వారిని చికిత్స నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భవన శిథిలాల కింద ఉన్న నలుగురు కూలీల సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ బృందాలు ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. శిథిలాల కింద చిక్కుకున్న నలుగురు కోసం సహకయ చర్యలు కొనసాగుతున్నాయి. అయితే, చర్చి స్లాబ్ వేస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. కాగా, ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# రూ.2 కోట్లు కొట్టేసేందుకు.. అన్నను కిడ్నాప్ చేయించిన చెల్లి




## ప్రియుడితో కలిసి బాబాయ్ బిడ్డ ప్లాన్
## ఐదుగురు అరెస్టు.. పరారీలో ఇద్దరు
## 48 గంటల్లోనే కేసు ఛేదించిన పోలీసులు

శేరిలింగంపల్లి, జనవరి 7: బాబాయ్ బిడ్డను సొంత చెల్లి కంటే ఎక్కువ ప్రేమగా చూసుకున్నాడు. అవసరాల్లో ఆదుకున్నాడు. ఖరీదైన కానుకలు ఇచ్చాడు. కానీ, ఆ చెల్లి ప్రియుడితో కలిసి అన్న కిడ్నాప్‌కు ప్లాన్ చేసింది. రూ.2 కోట్లు దోచేందుకు కుట్ర పన్నింది. చివరికి పోలీసులకు చిక్కి కటకటాలపాలైంది. గచ్చిబౌలిలోని డీసీపీ కార్యాలయంలో మాదాపూర్ ఇన్‌చార్జి డీసీపీ శ్రీనివాస్‌రావు ఆదివారం కేసు వివరాలను మీడియాకు వెల్లడించారు. ఖమ్మం జిల్లాకు చెందిన గుర్రం సురేందర్ (35) భార్య, కుమారుడితో కలిసి హైదరాబాద్‌లోని కేపీహెచ్‌బీ కాలనీ 6వ ఫేజ్‌లో నివాసం ఉంటున్నారు. సురేందర్ ఓ సాఫ్ట్‌వేర్ సంస్థలో, ఆయన భార్య ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నారు. సురేందర్ బాబా యి కూతురు అయిన గుర్రం నిఖిత గచ్చిబౌలిలోని ఓ సం స్థలో ఉద్యోగం చేస్తున్నది. తనతోపాటు పనిచేసే కృష్ణా జిల్లా కు చెందిన బల్లిపార వెంకటకృష్ణ (28)ను నిఖిత ప్రేమించింది. పెండ్లిచేసుకొని విలాసవంతమైన జీవితం గడిపేందుకు డబ్బు కావాలని, ఇందుకోసం ఏదైనా చేయాలని ఇద్దరూ భావించారు. ఆర్థికంగా స్థిరపడిన తన అన్న సురేందర్‌ను కిడ్నాప్ చేయాలని ప్రియుడు వెంకటకృష్ణతో కలిసి నిఖిత కుట్ర పన్నింది.

వెంకటకృష్ణ తన పాత స్నేహితుడు, అత్తాపూర్‌కు చెందిన నేరస్థుడు గుంజపోగు సురేశ్‌ను నిఖితకు పరిచయం చేశాడు. వీరు ముగ్గురు కలిసి సురేందర్ కిడ్నాప్‌కు ప్లాన్ చేశారు. సురేశ్‌తోపాటు మోహిదీపట్నం అంబేద్కర్‌నగర్‌కు చెందిన రామగళ్ల రాజు(20), బోజగుట్టకు చెందిన షిండే రోహిత్ (19), కడ్తాల్‌కు చెందిన చందు, రాజేంద్రనగర్‌వాసి వెంకట్ ముఠాగా ఏర్పడ్డారు. కొత్త ప్రదేశానికి సురేందర్‌ను తీసుకురావాలని నిఖితకు సురేశ్ సూచించా డు. ప్లాన్‌లో భాగంగా ఈ నెల 4న సురేందర్‌కు ఫోన్‌చేసిన నిఖిత.. ఆఫీస్‌లో ఓ వ్యక్తి తనను ఇబ్బంది పెడుతున్నాడని, ఖాజగూడ లింకురోడ్డు వద్దకు రావాలని నమ్మించింది. సా యంత్రం 6:30 గంటలకు ఖాజగూడ లింకురోడ్డు వద్దకు వచ్చిన సురేందర్ నిఖితతో మాట్లాడుతుండగా, స్విఫ్ట్ డిజైర్ కారులో వచ్చిన సురేశ్ గ్యాంగ్ అతడిని బలవంతంగా కారులో కుక్కి ఉడాయించారు.

### స్థానికుల చైతన్యం.. బెడిసికొట్టిన పన్నాగం

గమనించిన స్థానికులు డయల్ 100కు ఫోన్ చేసి కిడ్నా ప్ గురించి చెప్పారు. కాసేపటికే అక్కడకు చేరుకున్న పెట్రోలింగ్ పోలీసులు అక్కడే ఉన్న నిఖితను ప్రశ్నించారు. తనకు తెలియదని బుకాయించింది. తర్వాత తన అన్న సురేందర్‌ను ఎవరో కిడ్నాప్ చేశారని రాయదుర్గం పీఎస్‌లో ఫిర్యా దు చేసింది. అప్రమత్తమైన పోలీసులు ఆరు బృందాలను రంగంలోకి దించారు. ఇంతలోనే సురేశ్ గ్యాంగ్ సురేందర్ భార్యకు ఫోన్‌చేసి 'నీ భర్తను కిడ్నాప్ చేశాం.. విడిచిపెట్టాలంటే రూ.2 కోట్లు ఇవ్వాలి' అని డిమాండ్ చేశారు. అనివార్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాల్సి వచ్చిందని, పోలీసులు గాలిస్తున్నారని సురేందర్‌కు నిఖిత సమాచారం అందించింది. కంగుతిన్న గ్యాంగ్ మరి కాసేపటికి ఫోన్‌చేసి రూ.1 కోటి ఇస్తే చాలని, ఇంకాసేపటికి రూ.20 లక్షలు ఇచ్చినా చాలని సురేందర్ భార్యకు తెలిపారు.

కడ్తాల్-ఆమనగల్ రహదారిలో కారులో వెళు తుండగా కిడ్నాపర్ల కారు బ్రేక్‌డౌన్ అయింది. సురేశ్ నిఖితకు కాల్‌చేసి వెంటనే ఓ కారు పంపించాలని చెప్పడంతో వెంకటకృష్ణ కారుతో కిడ్నాపర్ల వద్దకు చేరుకున్నాడు. అప్పటికే భయపడిన గ్యాంగ్‌లో ఇద్ద రు వెంకట్, చందు తప్పుకున్నారు. సురేశ్, వెంకటకృష్ణ, రాజు, రోహిత్.. సురేందర్‌ను ఎక్కించుకుని శ్రీశైలం వెపు వెళ్లారు. మార్గమధ్యంలో ఆత్మకూరు అటవీశాఖ చెక్‌పోస్టు వద్ద అక్కడి సిబ్బంది కారును అపేందుకు ప్రయత్నించగా కంగారుపడ్డ గ్యాంగ్ కారును డీవైడర్‌కు ఢీకొట్టారు. సురేందర్ హెల్ప్.. అంటూ గట్టిగా అరవడంతో కారు అక్కడే వదిలేసి సురేశ్ గ్యాంగ్ అడవిలోకి పారిపోయింది. రాయదుర్గం పోలీసుల బృందం అక్కడకు చేరుకొని అటవీశాఖ సిబ్బందితో కలిసి సురేశ్, వెంకటకృష్ణ, రాజు, రోహిత్‌ను పట్టుకున్నారు. నిఖితను కూడా అదుపులోకి తీసుకున్నారు. నిఖిత ప్రియుడిదీ నేరచరిత్రేనని పోలీసులు వెల్లడించారు.

## ముప్పై రోజులలో రేవంత్ రెడ్డి ప్రజా పాలన అద్భుతం..వరంగల్ ఎంపీ ఆస్పిరెంట్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ



హన్మకొండ జిల్లా /పశ్చిమ నియోజకవర్గం /అక్షరం న్యూస్ :కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇప్పటికీ 30 రోజులు గడుస్తుంది ఈ 30 రోజుల వ్యవధిలో ప్రజా పాలనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రజ కార్యక్రమాలను విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారని కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విలేకరుల సమావేశంలో వరంగల్ ఎంపీ ఆస్పిరెంట్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన విజయవంతంగా కొనసాగిస్తున్నారని ప్రజలకి న్యాయం జరగాలి అనే ఉద్దేశంతో ఆరు పథకాలని ప్రవేశపెట్టి వాటిలో కొన్ని పథకాలు ఇప్పటికే మొదలుపెట్టి విజయవంతంగా ముందుకు దూసుకెళ్తున్నారని ఈ ముప్పై రోజుల్లోనే ప్రజా పాలన ఇంత అద్భుతంగా ఉందంటే రానున్న రోజుల్లో మన రాష్ట్రంలో ఇక పేద ప్రజల బ్రతుకులు మారుతాయని స్పష్టంగా అర్థమవుతుందన్నాడు. సోనియాగాంధీ దీవెనలతో ఇప్పటికే మనకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన మన రాష్ట్రంలోనే ఇంత అద్భుతంగా ఉందంటే రానున్న రోజుల్లో దేశమంతా కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే దేశ మొత్తం బాగుపడుతుందని రామకృష్ణ అన్నాడు.అదేవిధంగా రానున్న రోజుల్లో పార్లమెంట్ ఎలక్షన్స్ ఉన్నందున ప్రజలు గమనించి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థులని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజల ఆశీస్సులు కాంగ్రెస్ నాయకుల మీద ఉండాలి అని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో కిరణ్ రాజు మహేష్ మధు అడ్వకేట్ శ్రవణ్ వరంగల్ జిల్లా నాయకులతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి స్థాపనకు కృషి అభినందనీయం

- సమాజహితం కోసం కలిసి పనిచేద్దాం.లి
- క్రిస్టియన్ మైనార్టీల సమస్యల పరిష్కారంపై దృష్టి సారిస్తా-...
- కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబ శివ రావు..




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /పాల్వంచ /జనవరి 7/అక్షరం న్యూస్ :
క్రిస్టియన్ మైనార్టీ సంస్థలు సమాజంలో శాంతి స్థాపనకు కృషి చేయడం అభినందనీయమని, సమాజహితం కోసం వారు చేస్తున్న కృషికి తనవంతు సహకారాన్ని అందిస్తానని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆదివారం బెరాక చర్చ్ నందు ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్న కూనంనేని మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించినందుకు కృతజ్ఞుణ్ణి ఉంటానని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాను అన్నారు. తాను ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలోని నియూజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని, గతం కంటే మరింత అభివృద్ధి చేసేందుకు, ప్రభుత్వం నుంచి పెద్ద మొత్తంలో నిధులు రాబట్టేందుకు ఇప్పటికే ప్రణాళిక రూపొందించామని అన్నారు. నియోజవర్గంలో మరింత అభివృద్ధి సాదించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రతి గ్రామానికి, వార్డుకు కనీస మౌలిక వసతులు కల్పించడంతోపాటు, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందించేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాష, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబు, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు దుగ్గిరాల సుధాకర్, గుండాల నాగరాజు, నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు, శనగరపు శ్రీనివాస్ రావు, ఇట్టి వెంకట్రరావు, గిరి, జకరయ్య, పాషా, బెరాక చర్చ్ సభ్యులు బ్రదర్ ఐజాక్, మోజేష్ చారి, నాగేశ్వరరావు, సుగుణరావు, ప్రసాదరావు, స్వామిదాస్, జాకబ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరు కావాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల...**



భద్రాద్రికొత్త గూడెం జిల్లా /కొత్తగూడెం /జనవరి 7/అక్షరం న్యూస్ :
సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజావాణి తదుపరి గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహణపై సమీక్ష సమావేశం ఉంటుందని అన్ని శాఖల అధికారులు సమగ్ర నివేదికలతో హాజరు కావాలని కలెక్టర్ సూచించారు.

# దోచుకో దొరికినకాడికి దాచుకో

- అధికారులు, ప్రజా ప్రతినిధుల మౌనం
- మున్సిపల్ ఆదా యానికి భారీ స్థాయిలో గండి
- నిర్లక్ష్యానికి కారణాలేంటని ప్రజల మండిపాటు

### మణికొండ మున్సిపల్ అక్రమ నిర్మాణాలపై దోచుకో.. దాచుకో?

- అధికారులు, ప్రజాప్రతినిధుల మౌనం
- పెద్ద మొత్తంలో మున్సిపాలిటీ ఆదాయానికి గండి
- ప్రజాప్రతినిధుల అండతో అక్రమ నిర్మాణాలు
- పంచవాటి కాలనీ కమ్యూనిటీ హాల్ నాలా పక్కన నిర్మాణం చేస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదు

**మణికొండ మున్సిపాలిటీలో కంచె చేను మేస్తోందనే ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి. అక్రమ నిర్మా ణాలను అడ్డుకోవాల్సిన అధి కారులు, ప్రజాప్రతినిధులే.. అండగా నిలుస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. మున్సిపాలిటీ పరిధిలోని అల్కాపురి, పుప్పాలగూడ, నెక్నాంపూర్ సెక్రటేరియట్ కాలనీ, పంచవటి తదితర కాలనీల్లో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగు తున్నాయి. అభివృద్ధిలో మున్సి పాలిటీ పురోగమిస్తుందని ప్రజలు ఆశిస్తుంటే.. ప్రజాప్రతినిధుల వ్యవ హారంతో తిరోగమణంలోకి వెళ్తుందని పలువురు మండిపడు తున్నారు. అక్రమ నిర్మాణదారులు ఇచ్చే ముడుపులకు ఆశపడి ఇలా చేస్తున్నారా..? అని ప్రశ్నిస్తున్నారు..**



మణికొండ మున్సిపల్ అక్రమ నిర్మాణాలపై దోచుకో.. దాచుకో?

- అధికారులు, ప్రజాప్రతినిధుల మౌనం
- పెద్ద మొత్తంలో మున్సిపాలిటీ ఆదాయానికి గండి
- ప్రజాప్రతినిధుల అండతో అక్రమ నిర్మాణాలు
- పంచవాటి కాలనీ కమ్యూనిటీ హాల్ నాలా పక్కన నిర్మాణం చేస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదు

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జనవరి 07/ అక్షరం న్యూస్ :
గండిపేట్ మండలం మణికొండ మున్సి పాలిటీ పరిధిలో కంచే చేను మేస్తోంది. అక్రమ నిర్మాణా లు జోరుగా సాగుతున్నా అధికారులు గాని, ప్రజాప్రతిని ధులు గాని పట్టించుకున్న పాపనపోవడం లేదు. పైగా దోచుకో.. దాచుకో అనే విధంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని
అల్కాపురి, పుప్పాలగూడ, నెక్నాంపూర్ సెక్రటేరియేట్ కాలనీ, పంచవటి కాలనీలలో తదితర కాలనీల్లో అక్రమ నిర్మాణాల జోరు కనిపిస్తోంది. అయినా అటువైపు కన్నెత్తి చూసిన పాపాన పోవడం లేదు. అభివృద్ధిలో మున్సిపా లిటీ పురోగమిస్తుందని ప్రజలు ఆశిస్తుంటే వారి ఆశలకు ప్రజాప్రతినిధులు నీళ్లొదులుతున్నారు. అక్రమ నిర్మాణాలకు పూర్తి స్థాయిలో మద్దతు తెలుపుతున్నారు. దీంతో అందరూ ఆశ్చర్యానికి గురవుతున్నారు.

### ప్రధాన రహదారులపై అక్రమ నిర్మాణాలు..

అభివృద్ధిని విస్తృతపరచడంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను ఏర్పాటు చేసింది. కానీ ఆ లక్ష్యం ఈ మున్సిపాలిటీలో నెరవేరడం లేదు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ పక్కనే ఉండటంతో స్థానికంగా భూముల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. దీంతో అక్రమ నిర్మాణాలు జోరు కొనసాగుతున్నాయి. ఫలితంగా



మున్సిపాలిటీ ఆదాయానికి పెద్ద మొత్తంలో గండి పడుతోంది. సాక్షాత్తు ప్రధాన రహదారులపై అక్రమ నిర్మాణాలు చేపట్టినా ప్రజాప్రతినిధులు మౌనం వహిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ఇంకా అక్రమ నిర్మాణదారులకు అండగా నిలుస్తూ వారికి పూర్తి సహకారం ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణదారులు ఇచ్చే ముడుపులకు ఆశ పడి ఇలా చేస్తున్నారా? లేదా మరేమైనా ఒత్తిళ్లకు లోనై అక్ర మనిర్మాణాలను ప్రజాప్రతినిధులు ప్రోత్సహిస్తున్నారా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు మొద్దు నిద్ర వీడి అక్రమ నిర్మాణదారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు..

# నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటా...

- ప్రజా సమస్యలపై పోరాటం చేస్తా.మాజీ ఎమ్మెల్యే చల్లా
- ప్రజల్లో అనేక సందేహాలతో ముగిసిన ప్రజాపాలన.
- బిఆర్ఎస్ పార్టీ శ్రేణులను కంటికి రెప్పలా కాపాడుకుంటాం.
- నాయకులు, కార్యకర్తలు ఎవరూ బాధపడొద్దు, అధైర్య పడొద్దు.
- రాబోయే ఎంపి,స్థానిక సంస్థల ఎన్నికలపై హనుమకొండలో ముఖ్య కార్యకర్తలతో సమావేశం.



హన్మకొండ జిల్లా /నక్కలగుట్ట /అక్షరం న్యూస్ :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన దరఖాస్తుల కార్యక్రమం ప్రజల నుంచి వ్యక్తమైన అనేక సందేహాలకు ఎలాంటి సమాధానమివ్వకుండానే ముగిసిందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.ఆదివారం హనుమకొండలోని తన నివాసంలో నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలో ప్రస్తుత పరిస్థితులపై సమీక్షించాడు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ..తెలంగాణను సాధించుకొని గత పదేళ్లు అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పాలన సాగించిందని రాజకీయాలలో గెలుపొటములు సహజం అని తెలిపారు. అధికారంలో లేకపోయినా ప్రజా సమస్యల పట్ల పోరాటం కొనసాగిస్తామని వెల్లడించారు.పరకాల నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగేలా చూస్తామని పేర్కొన్నాడు.పరకాల బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు ఎవరూ బాధ పడవద్దు, అధైర్యపడొద్దని కోరాడు. పార్టీ నాయకులను, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని తెలిపాడు. పదవిలో ఉన్నా లేకపోయినా నియోజకవర్గ ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, వారి కష్ట సుఖలలో తోడుగా ఉంటానని హామీ ఇచ్చాడు.నియోజకవర్గంలో పార్టీ బలోపేతం చేయడమే ప్రథమ కర్తవ్యం అని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ నాయకులను కార్యకర్తలను సర్పంచులుగా,ఎంపిటిసి లుగా గెలిపించుకునేలా కార్యచరణ రూపొందించుకొని ముందుకు వెళదాం అని ప్రతి నిత్యం ప్రజల సమస్యలపై పోరాడుతానని త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరేద్దం అని అన్నాడు.కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలని నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి కొనసాగిం చాలని అన్నారు. గృహలక్ష్మి పథకంలో లబ్ధిపొందిన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరాడు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బి.ఆర్.ఎస్. నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణపై నిజమైన ప్రేమ ఉన్న పార్టీలు

# సోనియా గాంధీపై పోటీ చేయొద్దు..









- **తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణాన్ని ఈ విధంగా తీర్చుకుందాం..**
- **బిజెపి, బీఆర్ఎస్ కుమ్మక్కవ్వడం వల్లే కాళేశ్వరంపై చర్యలు లేవు...**
- **బిజెపి నోటికొచ్చినట్టుగా బాధ్యత లేకుండా మాట్లాడటం సరికాదు..**
- **పారదర్శకంగా జవాబుదారీగా ప్రజాపాలన అందిస్తున్నాం..**
- **చిన్నా భిన్నమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నాం..**

ఖమ్మం/ వైరా జనవరి 7 (అక్షరంన్యూస్)

"తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీని మన రాష్ట్రం నుంచి పార్లమెంటు స్థానానికి పోటీ చేయాలని కోరినాము.సోనియా గాంధీ పోటీ చేసే పార్లమెంటు స్థానం నుంచి తెలంగాణపై నిజమైన ప్రేమ ఉన్న ఏ పార్టీలు పోటీ చేయొద్దు.తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణాన్ని ఈ విధంగా తీర్చుకోవాలని" డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కోరారు. డిప్యూటీ సీఎం హోదాలో తొలిసారిగా స్వగ్రామమైన వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామానికి ఆదివారం భట్టి విక్రమార్క దంపతులు వచ్చారు. వారి వ్యవసాయ క్షేత్రం వద్ద ఉన్న బట్టి విక్రమార్క తల్లిదండ్రులైన అఖిలాండ దాసు, మాణిక్యమ్మల ఘాట్ వద్ద పుష్పగుచ్చాలు సమర్పించి నివాళులు అర్పించారు. దీనికి ముందు గ్రామంలో ఉన్న శ్రీ రామలింగేశ్వర ఆలయంలో భట్టి దంపతులు శివుడికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయం విస్తరణ కోసం దేవాదాయ ధర్మా దాయశాఖ అధికారులతో కలిసి డిప్యూటీ సీఎం చర్చించారు. గుడి బయట కళ్యాణమండపం డార్మెంటరీ స్నానాల ఘట్టం నిర్మాణానికి అంచనాలు తయారు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అనంతరం స్థానిక విలేకరులతో 30 రోజులు పూర్తి చేసుకున్న ప్రజాపాలన గురించి ఆయన మాట్లాడారు.బిఆర్ఎస్ పార్టీకి కాళేశ్వరం ఏటీఎం లాగా మారిందని ప్రధాన మంత్రి మోడీ, హోం మంత్రి అమిత్ షా లు తెలంగాణకు వచ్చిన సందర్భంగా ప్రతిసారి వ్యాఖ్యలు చేశారు.కాళేశ్వరం నిర్మాణంలో దోపిడీ జరిగిందని కేంద్ర దర్యాప్తు సంస్థలు, ఏజెన్సీలు ఇచ్చిన సమాచారం ప్రకారమే మోడీ, అమిత్ షా లు మాట్లాడిన వారు కాళేశ్వరం దోపిడి గురించి పూర్తి సమాచారం ఉన్నప్పటికీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలోని బిఆర్ఎస్ కేంద్రంలోని బిజెపి కుమ్మకు కావడం వల్లనే కాళేశ్వరం పై కేంద్ర ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు పై జరిగిన దోపిడి గురించి సిబిఐతో విచారణ చేయించాలని డిమాండ్ చేస్తున్న రాష్ట్ర బిజెపి నాయకులు వారి కేంద్ర నాయకత్వానికి ఆ విషయమే చెప్పాలని అన్నారు. కేంద్రంలో ఉన్న సిబిఐ ఇతర దర్యాప్తు సంస్థలు ప్రధానమంత్రి మోడీ, హోం మంత్రి అమిత్ షా ఆధ్వర్యంలో పనిచేస్తాయి కాబట్టి తాము సిబిఐ విచారణకు కాకుండా సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించడానికి సిద్ధమవుతున్నట్లు చెప్పారు. ఇవన్నీ విషయాలు తెలిసినప్పటికీ రాష్ట్ర బిజెపి నాయకులు బాధ్యత లేనట్టుగా నోటికొచ్చినట్టు మాట్లాడటం సరికాదని చురకలు వేశారు.

ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు, ప్రతి ఒక్కరి బ్యాంకు ఖాతాలో 15 లక్షల నగదు జమ, నోట్ల రద్దు సమయంలో బయటికి తీస్తానన్న నల్లధనం ఏమైందని వీటిపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మోసం మోసమని బతికే బిజెపి లాగా కాంగ్రెస్ వ్యవహరించదని అన్నారు.

### పారదర్శకంగా జవాబుదారీగా ప్రజాపాలన...

రాష్ట్రంలో చిన్న భిన్నంగా ఉన్న పాలన వ్యవస్థను గాడిలో పెట్టి జవాబుదారి పాలన అందిస్తున్నామని చెప్పారు. గత ఐదు సంవత్సరాల నుంచి ఉద్యోగులు 21వ తారీకు వరకు జీతాలు తీసుకున్న దుస్థితి నుంచి మొదటి వారంలోనే జీతాలు ఇచ్చే ఆర్థిక స్థితికి మెరుగు పరిచామన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ఆర్థిక అరాచకత్వంపై శ్వేత పత్రం విడుదల చేసి ప్రజలకు ఆర్థిక పరిస్థితులపై వాస్తవాలు చెప్పామని వివరించారు. విద్యుత్తు ఉత్పత్తి, సరఫరా జెన్కో, ట్రాన్స్ కో, డిస్కోలో ఉన్న అప్పులను బయట పెట్టడంతో పాటు వ్యవసాయ శాఖలో సమీక్ష చేసి ప్రజలకు జవాబుదారీగా భూసార పరీక్షలు పెంచి రైతులకు అధికార యంత్రాంగాన్ని అందుబాటులో ఉండే విధంగా సమయాత్తం చేశామన్నారు.కాళేశ్వరం కార్పొరేషన్ పేరిట లక్ష కోట్ల రూపాయలు అప్పు తెచ్చి అధోగతి పాలు చేసిన కాళేశ్వరం గురించి వాస్తవాలనుబయటపెట్టి జ్యుడీషియల్ విచారణకు సిద్ధమయ్యామని చెప్పారు. మిషన్ భగీరథలో జరిగిన అవకతవకలపై నివేదిక తయారవుతున్నదని త్వరలో బయట పెడతామని వెల్లడించారు..

పోలీస్ వ్యవస్థను ప్రక్షాళన చేసి రాష్ట్ర ప్రజలకు అతి పెద్ద సవాల్ గా మారిన డ్రగ్స్ నిరోధానికి పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేయడంతో పాటు ఆర్థిక సహాయ సహకారాలు అందించి ఆ శాఖకు కావాల్సిన నిధులను మంజూరు చేశామని తెలిపారు. 6 గ్యారంటీలలో భాగంగా మహాలక్ష్మి పథకంలో ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని ప్రారంభించి ఇప్పటి వరకు 6.50 కోట్ల మహిళలకు లబ్ధి కలిగించామని చెప్పారు ఆరోగ్య శ్రీ సాయాన్ని పది లక్షల రూపాయలకు పెంచి పేదలకు వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చామన్నారు. విద్యా, వైద్య ఉపాధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిన ప్రణాళిక సంఘాన్ని తిరిగి పునరుద్ధరణ చేసి, ఆ శాఖకు సీనియర్ ఐఏఎస్ అధికారిని సెక్రటరీగా నియమించాని చెప్పారు.ఆర్థిక వనరులను సక్రమంగా ప్రణాళిక బద్ధంగా రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసమే వెచ్చిస్తామన్నారు.

రాష్ట్రంలో పెద్ద ఎత్తున పరిశ్రమల స్థాపనకు పెట్టుబడులను ఆహ్వానిస్తున్నామని,పైరవీలు, ప్రశ్న పత్రాలు లీకు కాకుండా పకడ్బందీగా టిఎస్పిఎస్సి ద్వారా పరీక్షల నిర్వహణకు చర్యలు చేపట్టామన్నారు.నిరుద్యోగ యువతకు ప్రకటించిన జాబ్ క్యాలెండర్ అనుగుణంగా పోటీ పరీక్షలకు సిద్ధం కావడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. సంక్షేమ రంగంపై లోతైన అధ్యయనం చేసి ఇంక్లూసివ్ గ్రోత్లోకి ప్రజలను తీసుకురావడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేస్తున్నదని తెలిపారు.రాష్ట్రంలో ఎలాంటి భయం లేకుండా స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, ఒత్తిడి లేని పాలన అందిస్తామని చెప్పినట్టుగానే చేస్తున్నామని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణకు కఠినంగా వ్యవహరించడమే కాకుండా ప్రజల ధన మాన ప్రాణాలు కాపాడటం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యతగా గుర్తించి అందుకు తగ్గట్టుగా పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

పైరవీకారులు, తాబేదారులకు తావు లేకుండా ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా 30 రోజులు ప్రజాపాలన అందించిందని వెల్లడించారు.

ప్రజలు ఇచ్చిన ఈ పదవులను హోదా గా కాకుండా బాధ్యతగా స్వీకరించి పారదర్శకంగా జవాబుదారీగా ప్రజాపాలన అందిస్తున్నట్లు చెప్పారు.ఆరు గ్యారెంటీల హామీల అమలుకు ప్రజాపాలన ద్వారా దరఖాస్తులను స్వీకరించామన్నారు.రాష్ట్రంలో విద్యా, వైద్యం బలోపేతం చేయడానికి ప్రత్యేక దృష్టి సారించామని, ప్రభుత్వ యూనివర్సిటీలను బలోపేతం చేసి విద్యార్థులందరికీ ప్రపంచీకరణలో భాగంగా పెరుగుతున్న పోటీ తత్వాన్ని ఎదుర్కొనే విధంగా వృత్తిపరమైన కోర్సులు తీసుకురావడానికి ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి జిల్లాలో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీలను ఏర్పాటు చేయాలని ఈ ప్రభుత్వం కసరత్తు చేస్తున్నదని చెప్పారు.

ఈ మీడియా సమావేశంలో వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, తదితరులు ఉన్నారు.







## తోటి స్నేహితునికి వైద్య ఖర్చుల నిమిత్తం 40 వేల రూపాయలు ఆర్థిక సహాయం..



ఖమ్మం/ తల్లాడ కల్లూరు జనవరి 7 (అక్షరంన్యూస్)

కల్లూరు పట్టణంలో ఎంపీడీవో కార్యాలయం ఎదుట గల మినీ స్టేడియంలో ప్రతి రోజు క్రికెట్ ఆడే క్రీడాకారులు కల్లూరు పోలీసులు వారి తోటి ఉద్యోగులు కలిసి ప్రతిరోజు క్రికెట్ మిని స్టేడియంలో క్రికెట్ ఆడుతూ ఉంటారు. ఇది ఇలా ఉండగా డిసెంబర్ 31 వ, తారీకు న తన క్రికెట్ క్రీడాకారుడు బానోతు ఉపేందర్ రోడ్డు ప్రమాదంలో కాలు విరగడంతో ,విషయం తెలుసుకున్న కల్లూరు పోలీసులు, తోటి ఉద్యోగులు, వారి స్నేహితులు, మండల పరిధిలోని కిష్టయ్య బంజరు గ్రామానికి చెందిన భానోత్ ఉపేందర్ కు రోడ్డు ప్రమాదంలో కాలు విరగడం తో విషయం తెలుసుకున్న తన తోటి క్రికెట్ క్రీడాకారులు, (కల్లూరు పోలీసులు) తోటి ఉద్యోగులు,వైద్య ఖర్చుల నిమిత్తం 40 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేసి వారి స్నేహభావాన్ని చాటుకున్నారు. అందులో భాగంగా ఉపేందర్ కోల్కునేంత వరకు తోటి స్నేహితుల సహాయం అన్నివేళలా ఉంటుందని వారు తెలిపారు . విషయం తెలుసుకున్న కొంతమంది కల్లూరు పోలీస్ వారికి ,తోటి ఉద్యోగులకు , వారి మిత్ర బృందానికిహర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు పోలీసులు, తోటి ఉద్యోగులు, క్రికెట్ క్రీడాకారులు, వారి మిత్రబృందం ,తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాల ముగ్గు పోటీలకు ముఖ్య అతిథి పాల్గున్న పశ్చిమ ఎమ్మెల్యే నాయిని



హన్మకొండ జిల్లా /పశ్చిమ నియోజకవర్గం /అక్షరం న్యూస్ :ఏ బి ఎన్ ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీలో గెలిచిన మహిళలకు బహుమతులు అంద చేసిన పశ్చిమ నాయిని రాజేందర్ రెడ్డి.హన్మకొండ సెయింట్ పీటర్స్ స్కూల్ లో ఏ బి ఎన్ ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీలకు వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజయ్యాడు.ఈ సందర్భంగా ముత్యాల ముగ్గుల పోటీలో గెలిచిన మహిళలకు బహుమతులను అందజేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝ, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక%అ% సరళ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్ యాదవ్, డివిజన్ అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

- **పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**
- **లక్ష్మీ నగర్ హౌస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం**



పెద్దపల్లి ప్రతినిధి జనవరి 7 అక్షరం న్యూస్:

ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పరిష్కారానికి కృషి చేస్తానని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధి పదవ వార్డు లక్ష్మీ నగర్ హౌస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రమణారావుకు ఘన సన్మానం చేశారు ఈ సందర్భంగా హాజరైన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ ప్రతి సమస్య నేరుగా తమకు విన్నవించుకోవచ్చని వెంటనే ఆ సమస్యపై పరిష్కార మార్గాన్ని చూపుతామని సభ్యులకు చెప్పారు. అడగందే అమ్మయినా అన్నం పెట్టదని, సమస్య ఉన్నవారు తమని అడిగి పనిచేయచ్చుకోవాల్సిన అవసరం బాధ్యత మీపైనే ఉందని చెప్పారు. సమస్య ఉన్న వెంటనే స్పందించి సమస్య పరిష్కరిస్తానని తెలిపారు. నూతన ఇల్లు నిర్మించుకున్న వారు ఇంటి నెంబర్ కోసం అధికారులకు లంచాలు చెల్లించవద్దని చెప్పారు. అధికారులు లంచాలు అడిగితే తమ దృష్టికి తీసుకురావాలని వారిపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం లక్ష్మీ నగర్ హౌస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాయకులు శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అలాగే లక్ష్మీ నగర్ లోని సమస్యల పరిష్కారం కోసం సభ్యులు వినతి పత్రాన్ని అందజేశారు. సమస్యల పరిష్కార మార్గంగా లక్ష్మీ నగర్ లోని వీధుల వెంట సభ్యులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు కౌన్సిలర్ గాదె మాధవి, రంగంపల్లి మాజీ సర్పంచ్ పూదరి మహేందర్, మండలంలోని బొంపల్లి ఎంపీటీసీ గుర్రాల వీరేశం, గౌ రెడ్డి పేట వార్డ్ సభ్యులు కొమ్ము కర్ణాకర్, సొసైటీ అధ్యక్షులు మల్లారపు శంకర్, ప్రధాన కార్యదర్శి ఎర్రోజువేణుగోపాల్, కోశాధికారి ఆశాడపు తిరుపతి, కమిటీ సభ్యులు చొప్పరి నరసయ్య, సత్యనారాయణ తిరుమల రావు శ్రీనివాస్ రెడ్డి, గున్నాల శ్రీహరి, సారయ్య పోచయ్య ప్రభాకర్ రెడ్డి, సత్యం చుక్కయ్య, కనకయ్య, కుమారస్వామి, శేఖర్, అంజయ్య, రాజయ్య, రామస్వామి, రవీందర్ రెడ్డి శంకరయ్య, రవి లతోపాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు అమీర్ శెట్టి సతీష్, కటికనపల్లి రవికుమార్, శ్రీశైలం, నబి తదితరులు పాల్గొన్నారు.

# గంజాయితో పట్టుబడ్డ యువకుడు- 100 గ్రాముల గంజాయి స్వాధీనం





• మందమర్రి సిఐ మహేందర్ రెడ్డి • ఆర్కేపి ఎస్సై బి.రాజశేఖర్

మంచిర్యాలబ్యూరో /రామకృష్ణాపూర్,జనవరి7,(అక్షరం న్యూస్):రామకృష్ణాపూర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి.రాజశేఖర్ ఆధ్వర్యంలో ఆదివారం గుడిపెల్లి గ్రామంలో పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా ఒక వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించడంతో అతన్ని తనిఖీలు చేసారు.దాంతో అతని వద్ద100 గ్రాములు గంజాయి లభ్యమయింది.అనంతరం విచారించగా అతని పేరు జాడి రవికిరణ్ గా తేలింది.ఆ వ్యక్తి గుడిపల్లి గ్రామ నివసిగా ఉంటున్నట్లు అతను గత కొంత కాలంగా చంద్రపూర్ నుంచి తక్కువ ధరకు గంజాయి కొనుక్కోవచ్చి ఆ గుడిపెల్లిలోని యువకులకు ఎక్కువ రేటుకు విక్రయించడమే గాక అతను కూడా గంజాయి సేవిస్తున్నట్లు పోలీసు విచారణలో తేలింది.కాగా ఎస్ఐ పంచనామా నిర్వహించిన అనంతరం అతన్ని పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి కేసు నమోదు చేసారు.ఆ సందర్భంగా మందమర్రి సిఐ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ..పట్టణంలో యువకులు ఎవరైనా గంజాయి సేవించనా లేదా గంజాయి సరఫరా చేసినట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అంతేగాక పిడి ఆక్టు నమోదు చేయడం జరుగుతుందని,గంజాయి రవాణా గురించి గాని సేవించే వారి గురించి కాని ఎవరికైన తెలిసిన యెడల పోలీసులకు వెంటనే తెలుపాలని వాళ్ల యొక్క పేర్లు వివరాలు మాత్రం గోప్యంగా ఉంచుతామని ప్రకటించారు.

# విజయవాడలో జరిగిన గిరిజన శంఖారావ సభకు హాజరైన జిల్లా అధ్యక్షుడు ధర్మసోత్ దశరథ్ నాయక్







ఖమ్మం/ తల్లాడ జనవరి 7 (అక్షరంన్యూస్)

ఆదివారం విజయవాడ లో గిరిజనుల శంఖారావం కార్యక్రమం ఎస్టీ కమిషనర్ ఒడిత్య శంకర్ నాయక్ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభకు తెలంగాణ రాష్ట్రం నుండి లంబాడి హక్కుల పోరాడు సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ధర్మసోత్ దశరథ్ నాయక్, మూతి కుమార్ నాయక్, శంకర్ నాయక్ భీమా నాయక్ పండు నాయక్ ఈ సభకు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

# నేడు గోదావరిఖనిలో బిజెపి పార్టీ కార్యాలయం ప్రారంభం

జ్యోతి నగర్ జనవరి 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ గోదావరిఖని మార్కండేయ కాలనీలో రామగుండం నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కార్యాలయం ప్రారంభిస్తున్నామని నియోజకవర్గ ఇన్చార్జ్ కందుల సంధ్యారాణి తెలిపారు. ఇకనుంచి పార్టీ కార్యక్రమాలన్నీ ఇక్కడ నుంచే జరుగుతాయని అన్నారు పార్టీ నాయకులు కార్యకర్తలు రోజు పార్టీ కార్యాలయానికి హాజరై కేంద్ర రాష్ట్ర నాయకుల ఆదేశాల మేరకు పార్టీ ఇచ్చిన పిలుపు స్పందించి పని చేయాలని అన్నారు. ఈ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సీనియర్ నాయకులు కార్యకర్తలు అందరూ హాజరవుతున్నారని చెప్పారు

## సింగరేణి సిఎండి బాధ్యతలు స్వీకరించిన బలరాం నాయక్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎం.డి.రజాక్



భద్రాద్రి జిల్లా/ చుంచుపల్లి/ జనవరి.07/ అక్షరం న్యూస్

సింగరేణి నూతన చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు చేపట్టిన బలరాం నాయక్ ను హైదరాబాద్ లోని సింగరేణి భవన్లో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపిన కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయుసి నాయకులు ఎం.డి.రజాక్.

# శాంతి స్థాపనకు క్రిస్టియన్ మైనార్టీ సంస్థల కృషి అభినందనీయం


• సమాజహితం కోసం కలిసి పనిచేద్దాం,
• బెరాక చర్చ్ నందు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న కూనంనేని
• క్రిస్టియన్ మైనార్టీల సమస్యల పరిష్కారం పై దృష్టి సారిస్తా కొత్తగూడెం ఎమ్మెల్యే : కూనంనేని



భద్రాద్రి జిల్లా/ పాల్వంచ /జనవరి.07/ అక్షరం న్యూస్: క్రిస్టియన్ మైనార్టీ సంస్థలు సమాజంలో శాంతి స్థాపనకు కృషి చేయడం అభినందనీయమని, సమాజహితం కోసం వారు చేస్తున్న కృషికి తనవంతు సహకారాన్ని అందిస్తానని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆదివారం బెరాక చర్చ్ నందు ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్న కూనంనేని మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించినందుకు కృతజ్ఞుడిగా ఉంటానని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. తాను ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలోని నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని, గతం కంటే మరింత అభివృద్ధి చేసేందుకు, ప్రభుత్వం నుంచి పెద్ద మొత్తంలో నిధులు రాబట్టేందుకు ఇప్పటికే ప్రణాళిక రూపొందించామని పేర్కొన్నారు. నియోజవర్గంలో మరింత అభివృద్ధి సాదించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రతి గ్రామానికి, వార్డుకు కనీస మౌలిక వసతులు కల్పించడంతోపాటు, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందించేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాష, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబు, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు దుగ్గిరాల సుధాకర్, గుండాల నాగరాజు, నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు, శనగరపు శ్రీనివాస్ రావు, ఇట్టి వెంకట్రరావు, వై.ఎస్. గిరి, జకరయ్య, ఎస్.కె.సాబీర్ పాషా, బెరాక చర్చ్ సభ్యులు బ్రదర్ ఐజాక్, మోజేష్ చారి, నాగేశ్వరరావు, సుగుణరావు, ప్రసాదరావు, స్వామిదాస్, జాకబ్ తదితరులు పాల్గొన్నారు.

# 8న దేవర చిత్రం ఫస్ట్ గ్లింప్స్ విడుదల

### గుంటూరుకారం, హనుమాన్‌లకు గ్లింప్స్ అటాచ్




హైదరాబాద్,జనవరి7(అక్షరం న్యూస్

ఎన్టీఆర్ హీరోగా నటిస్తున్న చిత్రం 'దేవర' చిత్రానికి సంబంధించి పోస్టర్స్ తప్ప వీడియో గ్లింప్స్ ఏమీ బయటకు రాలేదు. ఇప్పుడు గ్లింప్స్‌కు ముహూర్తం కుదిరింది. ఈ నెల 8న దేవర చిత్రం ఫస్ట్ గ్లింప్స్‌ను వదలనున్నారు మేకర్స్. ఇదే తరుణంలో మరో గుడ్‌న్యూస్ చెప్పింది చిత్ర బృందం. ఆ చిత్రం ఆడియో హక్కుల్ని బాలీవుడ్ దిగ్గజ మ్యూజిక్ సంస్థ టీ-సిరీస్ సొంతం చేసుకుంది. ఈ విషయాన్ని టీ సిరీస్ సంస్థ ట్వీట్ చేసింది. 'దేవర సినిమా ఆడియో రైట్స్ సొంతం చేసుకోవడం గర్వంగా ఉంది. కొరటాల శివ విజన్, అనిరుధ్ మాస్టరింగ్ మ్యూజిక్ సినిమాను మరోస్థాయికి తీసుకెళు ‌ంది అనే నమ్మకం ఉందని పేర్కొన్నారు. అయితే భారీ మొత్తంలో చెల్లించి ఈ హక్కుల్ని తీసుకున్నట్లు సమాచారం. ఈ నెల 8న దేవర గ్లింప్స్ విడుదల చేయబోతున్నట్లు నిర్మాణ సంస్థ నూతన సంవత్సరం శుభాకాంక్షలు చెబుతు ఓ పోస్టర్ విడుదల చేసింది. దీంతో ఫ్యాన్స్ అంతా ఈ గ్లింప్స్‌ను ఎప్పుడెప్పుడు చూస్తామా అని ఎదురుచూస్తున్నారు. దీనికి సంబంధించి మరో వార్త కూడా వైరల్ అవుతోంది. గ్లింప్స్‌ను వెండితెరపై చూసే అవకాశం ఉందని సోషల్ మీడియాలో గుసగుసలు వినిపిస్తున్నాయి. సంక్రాంతి పండుగ సందర్భంగా 12న 'గుంటూరు కారం', 'హనుమాన్' సినిమాలు థియేటర్‌లో సందడి చేయనున్నాయి. 'హనుమాన్' సినిమాకి 'దేవర' గ్లింప్స్‌ను అటాచ్ చేయనున్నారట. 'హనుమాన్' మూవీ చూడడం కోసం థియేటర్లకు వచ్చిన ప్రేక్షకుడికి 'దేవర' గ్లింప్స్ డబుల్ ట్రీట్ ఇవ్వనుంది. ఎన్‌టీఆర్, కొరటాల శివ కాంబినేషన్‌లో వచ్చిన 'జనతా గ్యారేజ్' సూపర్ హిట్ అయింది. తదుపరి శివ తీసిన 'ఆచార్య'తో మొదటి ఫ్లాప్ అందుకున్నారు. అందుకే విజయబాటలో పడాలని తన ఆశలన్నీ 'దేవర'పైనే పెట్టుకున్నారు కొరటాల శివ. ఈ చిత్రంలో ఎన్‌టీఆర్ సరసన హీరోయిన్‌గా శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ నటిస్తోంది. సైఫ్ అలీఖాన ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. అనిరుద్ధ్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. రెండు భాగాలుగా తెరకెక్కుతున్న ఈ చిత్రం మొదటి భాగం ఏప్రిల్ 5న విడుదల కానుంది.

# సంక్రాంతి చుట్టూ సాగే కథ

### నా సామిరంగా కథపై అప్పడే ఊహాగానాలు



హైదరాబాద్,జనవరి7(అక్షరం న్యూస్

నాగార్జున, అల్లరి నరేష్, రాజ్ తరుణ్ నటిస్తున్న 'నా సామిరంగ' సినిమా సంక్రాంతి సందర్భంగా జనవరి 14న విడుదలవుతోంది. విజయ్ బిన్నీ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఇందులో ఆషిక రంగనాథ్, రుక్సర్ ధిల్లాన్, మిర్న కథానాయికలుగా నటిస్తున్నారు. ఈ సినిమా నుండి ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, పాటలు ఇప్పటికే బాగా ప్రాచుర్యం పొందాయి. ఈ సినిమాకి ఆస్కార్ విన్నర్ ఎంఎం కీరవాణి సంగీతం సమకూర్చుస్తున్నారు. ఈ సినిమాకి సుమారు రూ. 45 కోట్ల వరకు అయిందని పరిశ్రమలో టాక్ నడుస్తోంది. అందుకే ఈ సినిమాని ఎట్టి పరిస్థితుల్లో సంక్రాంతికి విడుదల చెయ్యాలని అనుకొని, విడుదల చేస్తున్నారు. ఎందుకు ఈ సినిమా సంక్రాంతికి విడుదలవ్వాలని ఈ చిత్ర నిర్వాహకులు పట్టు పట్టారు అంటే, ఈ సినిమా కథా నేపథ్యం అటువంటిది అని అంటున్నారు. ఇకపోతే ఈ సినిమా కథ కొంచెం లీకయింది. ఈ సినిమా కథ మొత్తం మూడు రోజుల్లో జరిగే కథ అని అంటున్నారు. మధ్యలో ఫ్లాష్ బ్యాక్ సన్నివేశాలు తప్పితే ఈ సినిమా కథ భోగి నాడు మొదలై కనుమ నాడు ముగుస్తుంది అని అంటున్నారు. అందుకే ఇది సంక్రాంతి పండగ నేపథ్యం వున్న కథ అని అందుకే సంక్రాంతికి విడుదలైతేనే బాగుంటుందని చిత్ర నిర్వాహకులు రాత్రి పగలు పని చేసి సినిమాని పూర్తి చేసినట్టుగా తెలుస్తోంది. భోగి నాడు ఏమి జరిగింది, దానివల్ల ఎదురయ్యే సంఘటనలు ఏంటి, మళ్ళీ కనుమ నాడు ఈ కథ ఎలా పూర్తయింది అనేదే సినిమా అని అంటున్నారు. ఈ సినిమాకి చిట్టూరి శ్రీనివాస్ నిర్మాత. నాగ్ చాలా రోజుల తర్వాత నటిస్తున్న పూర్తిస్థాయి మాస్ ఎంటర్‌టైనర్ 'నా సామిరంగ'. అల్లరి నరేష్, రాజ్ తరుణ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సంక్రాంతి కానుకగా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి గ్లింప్స్‌తో పాటు

ఫస్ట్ సింగిల్, అల్లరి నరేష్ ఇంట్రోను చిత్రబృందం విడుదల చేయగా ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది.



# పట్టువదలని విక్రమార్కుడిలా....రేవంత్ పరుగులు !



హైదరాబాద్,జనవరి7(అక్షరం న్యూస్

అన్నం ఉడికిందా లేదా అన్నదానికి ఒక్క మెతుకు పట్టుకుని చూస్తాం.. ఉడికిందో లేదో తెలిసిపోతుంది. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నెలరోజులు పూర్తి చేసుకుంటోంది. నాయకుడంటే ఎలా ఉండాలో మెల్లగా అలవాటు చేస్తున్నారు. దర్పం, డాంబికం లేకుండా ముందుకు సాగుతున్నారు. ఇచ్చిన హామీలు ఎలా నెరవేర్చాలా అన్న తపనతో పనిచేస్తున్నారు. చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారు. సరిగ్గా డిసెంబర్7న ప్రభుత్వం కొలువుదీరింది. ఈ నెలరోజుల్లో చేసిన..చేస్తున్న.. చేయబోతున్న పనులు.. వ్యవహరిస్తున్న తీరు. .శ్రమిస్తున్న తీరు చూశాక, ప్రజల్లో ముఖ్యంగా తెలంగాణ ఏర్పాటు కోసం కొట్లాడిన వారిలో భరోసా కలిగింది. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను మెల్లగా నెరవేర్చే ప్రయత్నం చేస్తున్న తీరును అభినందించాల్సిందే. ఎక్కడా భేషజాలకు పోకుండా రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారు. ఢిల్లీ పర్యటనలో కావచ్చు..హైదరాబాద్‌లో నిర్వహించే కార్యక్రమాల్లో కావచ్చు..తనతోటి సహచర మంత్రులకు విలువను ఇస్తున్నారు. తానే సర్వం అనే డాంబికాలు ప్రకటించడం లేదు. తొలిసారి ఢిల్లీ వెళ్లినప్పుడు డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతుంటే సింపుల్‌గా వింటూ కూర్చున్నారు. తరవాత ఉత్తమ్ కుమార్ రెడ్డితోనూ ఢిల్లీ వెళ్లినప్పుడు ఇలాగే వ్యవహరించారు. కేంద్రమంత్రులను కలిశాక ఉత్తమ్ మాట్లాడు తుంటే సిఎంగా ఉండీ రేంవత్ రెడ్డి పక్కన కామ్‌గా ఉన్నారు. నిజానికి నాయకత్వం అంటే ఇలాగే ఉండాలి. పక్కన వారు చెప్పేది వినాలి. తరవాత ఏదైనా ఉంటే వారిలో వారు మాట్లాడుకోవాలి. నడత లోనూ, నడకలోనూ, తోటివారితో ఉన్నప్పుడు సింపుల్‌గా ఉన్నంత మాత్రాన మన గౌరవానికి వచ్చే భంగం ఏదీ ఉండదు. అహంకారంతో కూడిన అధికారం ఎప్పుడూ ముప్పు తెచ్చి పెడుతుంది. కోటరీని ఏర్పాటు చేసుకుని వారి భజనలకు పొంగిపోతే క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో తెలియదు. ఎంత హుందాగా, సింపుల్‌గా ఉంటే అది పదవికి, దానిని నిర్వహిస్తున్న వారికి గౌరవం ఇనుమడించేలా చేస్తుంది. ఇప్పుడు రేవంత్ కూడా అదే చేస్తున్నారు. అనేక అంశాల్లో చకచకా నిర్ణయాలు తీసుకుంటున్నారు. నిరుద్యోగులకు ఇచ్చిన మాట మేరకు ఉద్యోగాల భర్తీపై తన చిత్తశుద్ధిని ప్రకటించారు. యూపిపిఎస్సీ తరహాలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పటిష్టతపై దృష్టి సారించారు. కమిషన్‌ను రాజకీయ చట్రం నుంచి విముక్తం చేసేందుకు సిద్ధం అయ్యారు. అలాగే 2లక్షల ఉద్యోగాల భర్తీని ఏడాదిలోగా పూర్తి చేస్తామని చెప్పారు. మెగా డిఎస్సీతో టీచర్ పోస్టుల భర్తీకి ఆదేశించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మూసేసిన స్కూళ్లను పునరుద్ధరించాలని ఆదేశించారు. జర్నలిస్టుల సమస్యలను వందరోజుల్లో పరిష్కరిస్తామన్నారు. ధరణిపైనా దృష్టి సారించారు. ప్రభుత్వ భూముల అన్యాక్రాంతంపై ఆరా తీస్తున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే..అనేక సమస్యలపై బహుముఖ పోరు సాగుతోంది. గత ప్రభుత్వం చేసిన తప్పుల కారణంగా తెలంగాణ అప్పులకుప్పగా మారింది. ఓ వైపు అప్పులను తేర్చగలగాలి. ఇచ్చిన హామీలను నెరవేర్చ గలగాలి. ఈ రెండు లక్ష్యాలతో రేవంత్ ప్రయాణం సాగుతోంది. ఆర్భాటాలకూ,భేషజాలకూ దూరంగా ఉంటూ..ప్రజల్లో కలిసిపోతూ సమస్యలను పరిష్కరించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. ప్రజాభవన్‌ను ప్రజల దగ్గరకు చేర్చారు. సమస్యలు వినే ప్రభుత్వం వచ్చిందన్న భరోసా కల్పించారు. ప్రగతి భవన్‌కు ముందు ఉన్న ఇనుప కంచెలను పగలగొట్టించి, దాన్ని ప్రజాభవన్‌గా ప్రకటించారు. ప్రగతి భవన్ ప్రజలకు దూరంగా ఉందనే విషయాన్ని తన ఎన్నికల ప్రచార సభలలో పదేపదే చెబుతూ వచ్చినందున..దానిని ప్రజలకు చేరువ చేస్తామన్న హామీని నెరవేర్చుకున్నారు. ఇకపోతే అప్పులపై దృష్టి సారించారు. అసెంబ్లీ వేదికగా శ్వేతపత్రాల ద్వారా ఉన్న అప్పులను, ఆర్థిక పరిస్థితిని ప్రజల ముందుంచారు. మీారు సూచనలు


సలహాలు ఇచ్చి, ముందుకు నడవడానికి సహకరించాలని విపక్షాన్ని కోరారు. అయితే అంత సులువుగా వారు ముందుకు రాలేదు. రారుకూడా. రాళ్లను పోగేసి విసరడానికి సిద్దంగా ఉన్నవారు..తమ తప్పులను అంగీకరించడానికి కూడా సిద్దంగా లేరని చెప్పారు. అప్పుల్లో కూరుకుపోయిన రాష్ట్రాన్ని అభివృద్ధిలోకి తేవాలంటే కేంద్ర సహకారం తప్పనిసరి. అందుకనే రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లారు. కేంద్రాన్ని కలసి పరిస్థితిని వివరించారు. రావాల్సిన నిధులను ఇవ్వాలని కోరారు. ఆదుకోవాలని అర్థించారు. ఢిల్లీలో ఉమ్మడి ఎపి భవన్ సమస్యను పరిష్కరించే చర్యలకు ఉపక్రమించారు. త్వరలోనే నవ్య తెలంగాణ భవన్ నిర్మాణం చేపడ తామని ప్రకటించారు. పాత అసెంబ్లీలో మండలి సమావేశాలు జరిగేలా ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. అసెంబ్లీ ముందు ప్రజలకు, ట్రాఫిక్‌కు ఇబ్బందిగా మారిన కంచెలను తొలగించారు. ఇకపోతే అన్నింటికి మించి మెట్రోను విస్తరించే పథకంపై అధ్యయనం చేయడం. శంషాబాద్ విమానాశ్రయం వరకు పొడిగింపుతో పాటు, ప్రజలకు అందుబాటులో ఉండేలా ప్రణాళికలు సిద్దం చేయాలని ఆదేశించారు. అవుటర్ రింగు రోడ్డు, రీజనల్ రింగు రోడ్డు మధ్య ఫార్మా సిటీని విడతల వారీగా జీరో కాలుష్యంతో క్లస్టర్లు గా ఏర్పాటు చేస్తామని అన్నారు. పదవులు, నామినేటెడ్ పోస్టుల భర్తీలో తనవాళ్లంటూ ఎవరూ ఉండరనీ, పార్టీ కోసం కష్టపడ్డవారిని గుర్తించి పదవులు ఇవ్వడం జరుగుతుందని చెప్పేశారు. దీనిద్వారా పదవుల భర్తీలో అర్హులకే అవకాశం అని చెప్పారు. గత ప్రభుత్వం నిర్వాకం వల్ల జీతాలు, పెన్షన్లు సకాలంలో ఇవ్వలేని దుస్థితి ఏర్పడింది. దీనిని సమీక్షించిన సిఎం రేవంత్ ముందుగా జీతాలు సకాలంలో పడేలా చేయాలనుకున్నారు. సకాలంలో జీతాలు అందక ప్రభుత్వోద్యోగులు,పెన్షనర్లు ఇబ్బంది పడకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన మొదటి నెలలోనే జీతాల చెల్లింపును గాడిన పెట్టేందుకు ప్రయత్నాలు ప్రారంభం అయ్యాయి. జనవరి నెల ఒకటిన ఇవ్వవలసిన జీతాల చెల్లింపును నాలుగో తేదీనాటికి ముగించడం గమనార్హం. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఒకటో తేదీనే జీతాలను చెల్లిస్తామని హామీ ఇచ్చింది. ఈమేరకు కాస్త అటూ ఇటూగా మొదటి నెలలోనే ప్రభుత్వం తాను ఇచ్చిన హామీని నెరవేర్చే ప్రయత్నం చేసింది. ఇలా చెప్పుకుంటూ పోతే నెలరోజుల్లో ఎన్నో పనులు జరిగాయి. ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరిం చేందుకు యంత్రాంగం సిద్ధం అవుతోంది. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిశీలనా జరుగుతుంది. రాజకీయమంటే ప్రజలకు సేవచేయడం అన్న సిద్ధాంతంతో ముందుకు సాగుతున్న రేవంతం రెడ్డి అనతి కాలంలోనే ప్రజల్లో పేరు తెచ్చుకుని సమర్థ ముఖ్యమంత్రిగా సుస్థిర స్థానం సంపాదిస్తారనడంలో సందేహం లేదు. నెలబాలుడు దినదిన పరవర్థమానంగా ప్రజాభిమానిగా ఎదగాలని కోరుకుందాం.

# పార్లమెంట్ ఎన్నికల వరకు పిసిసి చీఫ్ రేవంతే

- అప్పుడే మార్చే ఆలోచన లేని కాంగ్రెస్
- ఎన్నికల్లో ఎక్కువ ఎంపి సీట్లు సాధించడమే లక్ష్యం

హైదరాబాద్,జనవరి7(అక్షరం న్యూస్

పిసిసి అధ్యక్షపదవి విషయంలో కాంగ్రెస్ అధిష్టానం ఇప్పుడే తొందరపాటు నిర్ణయం తీసుకునే అవకావం కనిపించడం లేదు. పార్లమెంట్ ఎన్నికల వరకు పిసిసి చీఫ్‌గా రేవంత్ రెడ్డినే కొనసాగిస్తారన్న ప్రచారం సాగుతోంది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీని విజయతీరాలకు చేర్చిన రేవంత్ రెడ్డిని ఈ ఎన్నికల వరకు కొనసాగించే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. పలువురి దృష్టి పిసిసి పదవిపై ఉన్నా.. ఇప్పటికిప్పుడు మార్చే అవకాశం లేదని అంటున్నారు. పార్లమెంటులో కనీసం 14 సీట్లు గెలవాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ ముందుకు సాగుతోంది. సిఎం రేవంత్ ఇప్పుడు తన దృష్టినంతా వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక ఎంపి సీట్లు సాధించడంపై పెట్టారు. కాంగ్రెస్ అధిష్టానం కూడా ఇదే కోరుకుంటోంది. అందువల్ల పిసిసి చీఫ్‌గా రేవంత్ రెడ్డినే కొనసాగించాలన్న నిర్ణయంతో ఉన్నట్లు తెలుస్తోంది. ఇదే జరిగితే పార్లమెంట్ ఎన్నికల వరకు రేవంత్ రెడ్డి సిఎంగాను, పిసిసి చీఫ్‌గానూ కొనసాగుతారు. పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన రేవంత్ రెడ్డిపై అధిష్ఠానం ఎంతో నమ్మకంగా ఉంది. అందుకనే ముఖ్యమంత్రి పదవితోపాటు పార్టీ పగ్గాలను కూడా ఆయన వద్దే ఉంచింది. కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రిగా ఉన్నవారే పిసిసి అధ్యక్షుడిగానూ వ్యవహరించిన దాఖలాలు తక్కువ. ఇప్పటివరకూ తెలుగునాట ఒక్క సందర్భంలోనే అలా జరిగింది. మర్రి చెన్నారెడ్డి మొదటిసారి ముఖ్యమం త్రి అయిన ప్పుడు కొంతకాలం ఆయన పిసిసి అధ్యక్షుడుగానూ వ్యవహరించారు. ఆ తర్వాత మళ్లీ ఆ ఘనత రేవంత్ రెడ్డికే దక్కింది. లోక్‌సభ ఎన్నికలు దగ్గరపడిన తరుణంలో పిసిసి అధ్యక్ష పదవిని మరొకరికి కట్టబెడితే లేనిపోని వివాదాలు తలెత్తే ప్రమాదం ఉంది. పైగా అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీని గెలిపించిన రేవంత్, లోక్‌సభ ఎన్నికల్లోనూ విజయం చేకూరుస్తాడనే నమ్మకంతో పిసిసి అధ్యక్ష పదవిని మార్చకేడదన్న నిర్ణయంతో ఉంది. పార్టీపై కూడా రేవంత్ తనదైన శైలిలో పట్టు సాధిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే కప్పల తక్కెడ అనీ, అసమ్మతులకు కేరాఫ్ అడ్రస్ అనీ పేరు. రేవంత్ కి ఈ విషయం ఇంకాస్త ఎక్కువే తెలుసు. అందుకనే మొదటి రోజునుంచీ పార్టీలో అందరినీ కలుపుకుపోయే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో ఆయన ఎలాంటి భేషజాలకూ పోవడం లేదు. కాంగ్రెస్‌లో ఉన్న సీనియర్లను గౌరవిస్తూనే తను నిమిత్త మాత్రుడిని అన్న రీతిలో ముందుకు సాగుతున్నారు. వారందరిని మంత్రులుగా తీసుకున్నా కలుపుకుని పోతున్నారు.



మొదటిసారిగా ప్రధాని మోడీని కలిసేందుకు అపాయింట్ మెంట్ లభించినప్పుడు, రేవంత్ ఒక్కరే వెళ్లి ప్రధానిని కలిసి ఉండవచ్చు. కానీ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కూడా వెంటబెట్టుకుని వెళ్లారు. ఆ తర్వాత ఢిల్లీలో జరిగిన ప్రెస్ మీట్ లోనూ భట్టికి మైక్ ఇచ్చి మాట్లాడమన్నారు. తాను ప్రధానితో ఏం మాట్లాడననే విషయమై పార్టీలో వదంతులు రేకెత్తకూడదని ముందుచూపుతోనే ఆయన ఇలా చేశారు. అలాగే ఉత్తమ్‌తో కలసి వెళ్లిన్నపుడు కూడా ఇలాగేచేశారు. కేంద్రమంత్రులను కలిసిన వివరాలను ఉత్తమ్ వివరించారు. మంత్రులకు శాఖల కేటాయింపుల కూడా ఢిల్లీ పెద్దల అనుమతితోనే చేపట్టారు. గతంలో ముఖ్యమంత్రి ఏ నిర్ణయం తీసుకున్నా, మంత్రుల్లోనూ, ఎమ్మెల్యేలలోనూ అసమ్మతి మొదలయ్యేది. ఢిల్లీకి వెళ్లి ముఖ్యమంత్రిపై అధిష్ఠానానికి ఉన్నవీ లేనివీ కల్పించి చెప్పేవారు. ఈ సంస్కృతికి రేవంత్ చెక్ పెడుతూ, తన నిర్ణయాలకు ముందుగానే అధిష్ఠానం అనుమతి తీసుకుంటున్నారు. నామినేటెడ్ పదవుల విషయంలోనూ అయన అధిష్ఠానం అనుమతి తీసుకున్నారని, రేపోమాపో కొన్నిపోస్టుల భర్తీ జరుగుతుందనీ తెలుస్తోంది. మంత్రులలో చాలామంది కంటే వయసులో రేవంత్ చిన్నవారు. వయసులోనూ, పార్టీలోనూ తనకంటే అనుభవం ఉన్నవారనే ఉద్దేశంతో మంత్రులకు సముచిత గౌరవం ఇచ్చి ముందుకు తీసుకుని వెళుతున్నారు. ఇకపోతే లోక్‌సభ ఎన్నికల్లో సోనియా గాంధీని తెలంగాణనుంచి పోటీ చేయించాలన్న నిర్ణయం వెనక కూడా పార్టీ విజయం ఆధారపడి ఉంది. అదే జరిగితే, సోనియాగాంధీ ఇమేజీతో లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ ఎక్కువ సీట్లు గెలుచుకునే అవకాశం ఉంటుంది. కాంగ్రెస్‌పార్టీ ప్రకటించిన సంక్షేమ పథకాల అమలు రేవంత్ ప్రభుత్వానికి ఒక సవాల్ అనే చెప్పాలి. అప్పుల ఊబిలో కూరుకుపోయిన ప్రభుత్వం, సంక్షేమ పథకాలకు నిధుల కేటాయింపు జరపడం కత్తిమీద సాములాంటిదే. అయితే చిత్తశుద్ధితో ముందుకు సాగాలని నిర్ణయించడం ద్వారా ఒక్కో పథకాన్ని గట్టెక్కించవచ్చు. అందుకే పార్టీని, ప్రభుత్వాన్ని సమన్వయం చేసుకుంటూ సాగాలి. కేంద్రంలో కాంగ్రెస్ అధికారం లోకి వస్తే సమస్యలు సులువుగా పరిష్కరించుకోవచ్చు. అందుకే ఎంపి ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెలవాలి. అప్పటివరకు రేంవత్ ఉంటేనే పార్టీ గట్టెక్కే పరిస్థితులు ఉన్నాయి.

# గుంటూరు కారం భలే క్రేజీ




హైదరాబాద్,జనవరి7(అక్షరం న్యూస్

అతడు, ఖలేజా చిత్రాల తర్వాత త్రివిక్రమ్-మహేశ్ బాబు కాంబినేషన్లో వస్తున్న చిత్రం 'గుంటూరు కారం' పై ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే ఈ చిత్రంలో లిరికల్ సాంగ్స్ లక్షల వ్యూస్‌తో యూట్యూబ్‌ను షేక్ చేస్తున్నాయి. ఇప్పుడు సినిమా ప్రీమియర్ షో విషయంలోను రికార్డు సృష్టించింది. 'గుంటూరు కారం' కోసం జనవరి 11న అమెరికాలో 5,408 ప్రీమియర్ షోలు వేయనున్నారు. తెలుగు సినిమాకు ఇన్ని షోలు వేయడం రికార్డని చిత్ర బృందం తెలిపింది. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో నిర్మాత నాగవంశీ సినిమాపై మరోసారి ధీమా వ్యక్తం చేశారు. సినిమా అద్భుతంగా వచ్చిందనీ, తమన సంగీతం, బ్యాగ్రౌండ్ స్కోర్ సినిమాను మరో స్థాయికి తీసుకెళ్తుందని చెప్పారు. అయితే ఈ చిత్రం ప్రీ రిలీజ్ వేడుక శనివారం హైదరాబాద్‌లో జరగాల్సి ఉంది. కానీ సెక్యూరిటీ, పోలీసు అనుమతులు ఇతర కారణాలతో ఈవెంట్ వాయిదా పడింది. ఈ విషయంలో మాత్రం అభిమానులు నిరుత్సాహపడుతున్నారు. శ్రీలీల, మీనాక్షి చౌదరి ఈ చిత్రంలో కథానాయికలుగా నటించారు.

# తండేల్ ప్రచార వీడియో విడుదల




హైదరాబాద్,జనవరి7(అక్షరం న్యూస్

నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా నటిస్తున్న 'తండేల్' సినిమా షూటింగ్ జరుగుతున్న సంగతి తెలిసిందే. దీనికి చందూ మొండేటి దర్శకుడు, ఈ సినిమాని గీత ఆర్ట్స్ బ్యానర్ మీద అల్లు అరవింద్ సమర్పిస్తుండగా బన్నీ వాసు నిర్మిస్తున్నారు. చిత్ర నిర్వాహకులు ఈ సినిమా మొదటి ప్రచార వీడియో విడుదల చేశారు. నాగ చైతన్య సముద్రం మీదకి చేపలు పట్టడానికి వెళితే, తప్పిపోయి పాకిస్తాన్ దేశానికి వెళ్లి అక్కడ సైనికులకు దొరికిపోతాడు. అక్కడ పాకిస్తాన్ జైల్లో నాగ చైతన్య ఉంటే, ఇక్కడ అతని ప్రియురాలు సాయి పల్లవి సముద్రం ఇవతలి ఒడ్డున అతనికోసం ఎదురుచూస్తూ ఉంటుంది. ఈ ప్రచార చిత్రాలు ప్రతి సన్నివేశం ఆసక్తికరంగా తీయడమే కాకుండా, అవి ఎంతో ఉన్నతమైన సాంకేతికతని కూడా వాడినట్టుగా స్పషంగా తెలుస్తోంది. ఎందుకంటే నాగ చైతన్య సముద్రంలోకి వెళ్లడం, పాకిస్తాన్ సైనికులకు దొరికిపోవడం ఇవన్నీ ఎంతో హృద్యంగా చిత్రీకరించారు. 'తండేల్' కథ నేపథ్యం శ్రీకాకుళం దగ్గర జరిగిన ఒక కథ ఆధారంగా తీసుకొని నిర్మిస్తున్నారు కాబట్టి, నాగ చైతన్య శ్రీకాకుళం యాస కూడా బాగానే మాట్లాడటం అలవాటు చేసుకున్నాడు. 'దద్దా గుర్తెట్టుకో, ఈపాలి ఏట గురితప్పేదే లేదేస్. ఇక రాజులమ్మ జాతరే' అని మాటతో ప్రారంభం అవుతుంది. దేవి శ్రీ ప్రసాద్ నేపథ్య సంగీతం ఈ చిత్రాలకి మంచి తోడ్పాటు అందించటమే కాకుండా, ఆసక్తికరంగా ఉండేట్టు చేసింది.

# గీతాంజలి మళ్లీ వచ్చింది..ఫస్ట్ లుక్ విడుదల




హైదరాబాద్,జనవరి7(అక్షరం న్యూస్

టాలీవుడ్ హీరోయిన్ అంజలి టైటిల్ రోల్‌లో నటిస్తున్న తాజా చిత్రం గీతాంజలి మళ్లీ వచ్చింది. 2014లో కామెడీ అండ్ హార్రర్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన సూపర్ హిట్ చిత్రం 'గీతాంజలి' సినిమాకు ఈ చిత్రం సీక్వెల్‌గా రాబోతుంది. ఇక ఈ సినిమాలో శ్రీనివాస్ రెడ్డి కథనాయకుడిగా నటిస్తుండగా.. సత్యం రాజేశ్, షకలక శంకర్, అలీ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అంజలి 50వ సినిమాగా రానున్న ఈ చిత్రానికి కోన వెంకట్ కథ, స్రీన్ ప్లేను అందిస్తుండగా.. శివతుర్లపాటి దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే కొత్త సంవత్సరం కానుకగా మూవీ నుంచి అంజలి ఫస్ట్ లుక్ పోస్టర్‌తో పాటు హీరో సునీల్ ఫస్ట్ లుక్‌లను విడుదల చేయగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. తాజాగా ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో పాడుబడిన బిల్డింగ్‌లో అంజలి, శ్రీనివాస్ రెడ్డి, సత్యం రాజేశ్, షకలక శంకర్, అలీ, సునీల్ ఉండగా.. పైకి దేనినో సీరియస్‌గా చూస్తున్నట్లు ఉంది. ఇక వీళ్ళందరూ ఎందుకు అలా చూస్తున్నారు అనేది తెలియాలంటే సినిమా రిలీజ్ వరకు వెయిట్ చేయాల్సిందే. ఎంవీవీ సినిమాస్ బ్యానర్‌తో కలిసి కోన ఫిలిం కార్పొరేషన్ బ్యానర్‌పై కోన వెంకట్ ఈ సినిమాను తెరకెక్కిస్తుండగా.. ప్రవీణ్ లక్కరాజు సంగీతం అందిస్తున్నాడు. తెలుగుతో పాటు తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు.

## విలేకరుల ఇళ్ల స్థలాల కోసం జిల్లా అధ్యక్షుడు తాడూరి కరుణాకర్ హామీ



**కరీంనగర్/సైదాపూర్,జనవరి07(అక్షరం న్యూస్):** సైదాపూర్ మండల విలేకరులకు హుజూరాబాద్-హుస్నాబాద్ పట్టణాలలో ఇళ్ల స్థలాల కోసం,ఇళ్ల నిర్మాణాల కోసం టీయూడబ్ల్యూజే(ఐజేయూ)జిల్లా అధ్యక్షుడు తాడూరి కరుణాకర్, టీయూడబ్ల్యూజే(ఐజేయు)రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బల్మూరి విజయసింహారావులను జిల్లా ఈసీ మెంబర్ సారబుడ్ల రాజిరెడ్డి కోరారు.ఆదివారం జిల్లా ప్రెస్ భవనంలో జరిగిన కార్యవర్గ సమావేశం జరగ్గా జిల్లా అధ్యక్షుడు తాడూరి కరుణాకర్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విజయసింహారావులు ఇంటి స్థలాలు,ఇండ్ల నిర్మాణ కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈసీ మెంబర్ సారబుడ్ల రాజిరెడ్డి ఆద్వర్యంలో హైద్రాబాద్ లోని మంత్రి నివాసంకు వెళ్లి రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పోన్నం ప్రభాకర్ తో మాట్లాడి ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా ముందుకెళ్దామని అన్నారు.ఈ కార్యక్రమంంలో దాడుల వ్యతిరేక కమిటీ జిల్లా కన్వీనర్,న్యాయవాది బానాల శ్యాంసుందర్,జిల్లా ఉపాధ్యక్షుడు సృజన్ కుమార్,కోశాధికారి సందీప్,ఈసీ మెంబర్ సాయి,జర్నలిస్టు మ్యాదరి రమేశ్,తదితరులు పాల్గోన్నారు.

## రత్నాపూర్ లో కేంద్ర పథకాలపై సంకల్ప యాత్ర



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జనవరి 07 అక్షరం న్యూస్:** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో ఆదివారం కేంద్ర ప్రభుత్వ పథకాలపై సంకల్పయాత్ర వ్యాన్ ద్వారా ప్రచారం నిర్వహించారు. వికాసిత్ భారత్ సంకల్ప యాత్ర (వి.బి.ఎస్.వై) లో కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉజ్వల గ్యాస్, పీ.ఎం ప్రణయ్, పోస్టల్ స్కీమ్స్, గృహ నిర్మాణాలు, ఇతరత్ర పథకాలపై ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మల్లె ప్రతిమ పీవీ రావు, కె.వి.కె సాయిల్ సైంటిస్ట్ పిల్లి కిరణ్, వ్యాన్ ఇంచార్జ్ సాయికిరణ్,ఏ.ఎన్.ఎం మన్నాల రాణి, ఆశా వర్కర్లు మేడ స్వరూప, అంగూరి విజయలక్ష్మి, గడ్డం సునీత, పంజా సునీత పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన ఏఐటియుసి నాయకులు



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 7/అక్షరం న్యూస్:** రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ను ఆదివారం గోదావరిఖని దుర్గా నగర్ లో వారి ఇంటి వద్ద సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు మర్యాదపూర్వకంగా కలిసి పూలగుచ్ఛం అందించి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సింగరేణి లో గుర్తింపు సంఘం గా కార్మిక వర్గం సమస్యల పరిష్కారానికి యాజమాన్యం తో ట్రేడ్ యూనియన్ పరంగా కృషి చేస్తామని,ఐతే ప్రభుత్వ పరంగా కంపెనీ కి రావలసిన బకాయిలు,ఇతర సహాయ సహకారాలు అందించేలా చూడాలని వారు ఎమ్మెల్యే కు విజ్ఞప్తి చేశారు.పరస్పర సహకారంతో సింగరేణి మనుగడ కు పాటుపడాలని వారు కోరారు. ఏఐటియుసి గుర్తింపు సంఘం గా గెలిచినసందర్భంగా ఎమ్మెల్యే నాయకులకు అభినందనలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు దొంత సాయన్న, ఉప్పులేటి తిరుపతి తో పాటు సింగరేణి విశ్రాంత డిప్యూటీ సూపరింటెండెంట్ పి.శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు దీటి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు హెచ్చరిక సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలి

**- ఎస్సై శ్రీధర్**



**ఓదెల/ పెద్దపల్లి జనవరి 07(అక్షరం న్యూస్) :** సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఓటిపి లు తెలపకూడదని హెచ్చరించారు ఈ సందర్భంగా స్థానిక. పోత్కపల్లి పోలీస్ స్టేషన్లో మీడియాతో మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలపై ప్రజా పాలన కార్యక్రమం లో భాగంగా గ్రామసభలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించడం జరిగింది అదే అదునుగా ఫైబర్ నేరగాళ్లు మీకు రేషన్ కార్డు మహాలక్ష్మి ఇందిరమ్మ ఇల్లు మంజూరైనయని సైబర్ నేరగాళ్లు ఓటిపి చెప్పమని అడుగుతున్నారని దయచేసి ఇలాంటి ఓటీపీలను ఎవరు చెప్పద్దని అలా చెప్పినట్లయితే మీ అకౌంట్లో డబ్బులు మాయమయితాయని అందుకోసం సైబర్ నేరగాల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎస్సై శ్రీధర్ హెచ్చరించారు ఏదన్నా అవసరమైతే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవాలి తప్ప ఓటిపిని చెప్పకూడదని హెచ్చరించారు

## ఎంపీటీసీ ఇంటా... గణంగా పడిపూజ



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జనవరి 07 అక్షరం న్యూస్:** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో ఎంపీటీసీ దర్ముల రాజసంపత్ ఇంటా శనివారం రాత్రి అయ్యప్ప పడిపూజ ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప భక్తులు భారీగా పాల్గొని కీర్తనలు,పూజలు చేశారు. అయ్యప్ప నామ స్మరణతో ఈ ప్రాంతమంతా మార్మోగింది. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,భక్తులు భారీగా పాల్గొన్నారు.

# రామయ్య ఆశీస్సులతో అయోధ్య అక్షింతలు పంపిణీ..





**ఖమ్మం/ వైరా జనవరి 7 (అక్షరంన్యూస్):** అయోధ్య రాముడు చెంత విశిష్ట పూజలు అందుకున్న అక్షింతలు ఇంటింటికి చేరుతున్నాయి. ఆదివారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని 5 వార్డులో ఆర్ఎస్ఎస్ మరియు వికాస తరంగిణి వారి ఆధ్వర్యంలో మహిళా బృందం అయోధ్య రామయ్య అక్షింతలను ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. జై శ్రీరామ్ అంటూ సాక్షాత్తు రాముడే తమ ఇంటికి వచ్చి అక్షింతలు అందించినట్టు భక్తులను పంపించి అక్షింతలు అందిస్తున్నారని భావించి హారతులు పట్టి అక్షింతలు తీసుకుంటున్నారు .అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలు ఎంతో పవిత్రమైన పుణ్యమైన అక్షింతలని వాటిని భావించి ప్రతి ఒక్కరూ ఇంటింటా ప్రత్యేక పూజలు చేసుకుంటున్నారని అక్షింతల పంపిణీ చేస్తున్న బృందం తెలుపుతుంది .ఈ సందర్భంగా అక్షింతలు పంపిణీ ఇంటింటా పంపిణీ చేస్తున్న బృందం మహిళలు మాట్లాడుతూ అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలు పంపిణీ పుణ్య కార్యక్రమంలో పాల్గొనడం మాకు ఎంతో సంతోషంగా ఉందని తెలుపుతున్నారు.ఈ అక్షింతలు పంపిణీ కార్యక్రమం అనుమెలు కుమారీ ,మిట్టపల్లి మంజుల,కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్, రంగ వాసవి, అన్నపూర్ణ, భారతి, జానకి, రాజ్యలక్ష్మి, జ్యోతి, శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ క్లియర్ పాఠశాల నూతన సంవత్సరంలో మరిన్ని విజయాలు సాధించాలి...





**- ఎన్టిపిసి ఈ డి కేదార్ రంజన్**

**జ్యోతి నగర్ జనవరి 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఎన్టిపిసి టౌన్షిప్ లో ఉన్న సెయింట్ క్లియర్ పాఠశాల కొత్త సంవత్సరంలో మరిన్ని విజయాలు సాధిస్తూ విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపాలని రామగుండం ఎన్టిపిసి ఎక్స్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు అన్నారు. శనివారం సెంట్లు పాఠశాలలో నూతన సంవత్సర సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థుల వెల్కమ్ నృత్యంతో ఆయనను ఘనంగా ఆహ్వానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు అధ్యాపక సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు కొత్త సంవత్సరంలో కొత్త లక్ష్యాలను పెట్టుకొని ముందుకు పోవాలని అవి సాధించడానికి చిత్తశుద్ధితో కష్టపడాలని అన్నారు సెయింట్ క్లియర్ పాఠశాల యజమాన్యం ఉపాధ్యాయులు శ్రద్ధగా పనిచేస్తున్నారని అభినందించారు. సెయింట్ క్లియర్ హెచ్ఎం ఏ డోమినిక్ మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో ఈడిగా పదోన్నతి పొందిన సిజిఎం కేదార్ రంజన్ పాండు పాఠశాలకు రావడం సంతోషంగా ఉందని అన్నారు ఆయన నాయకత్వంలో ఎన్టిపిసి రామగుండం తెలంగాణ ప్రాజెక్టులు ముందుకు పోతున్నాయని అన్నారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు చేసిన నృత్య రూపకాలను ఈడీ తిలకించారు ఈ కార్యక్రమంలో ఎన్టిపిసి హెచ్ఆర్ ఏజీఎం విజయ్ కుమార్ సిగ్ధర్ కేవీఎంకే ప్రసాద్ ఫాదర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు మిషన్లు అందజేత..






**ఖమ్మం/ వైరా జనవరి 7 (అక్షరంన్యూస్):** మహిళలకు ఆర్థికంగా చేయూతనిచ్చే విధంగా ఉపాధి కల్పించే ఉద్దేశంతో లయన్స్ క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్నామని గాట్ అంబాసిడర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ అన్నారు. లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు సరితల కుమారుడు రిషి వర్ష పుట్టినరోజు సందర్భంగా మధిరకు చెందిన నిరుపేద మహిళ జ్యోతి కి కుట్టు మిషన్ పంపిణీ చేస్తూ ఆయన మాట్లాడినారు రాబోయే రోజుల్లో మహిళలకు లబ్ది జరిగే విధంగా మరిన్ని సేవ కార్యక్రమాలు చేపడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు, కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, రీజన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్, సహాయ కార్యదర్శి కొల్లా రాంబాబు, మీల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, మిట్టపల్లి సత్యం బాబు, బండారు సరిత, రాయపూడి నారాయణరావు, కట్ల సురేష్, ఉడత శ్రీనివాసరావు తదితరులు పాల్గొని రిషివర్ష కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటా..





**- ప్రజా సమస్యలపై పోరాటం చేస్తా: మాజీ ఎమ్మెల్యే చల్లా**

**- ప్రజల్లో అనేక సందేహాలతో ముగిసిన ప్రజాపాలన**

**- బిఆర్ఎస్ పార్టీ శ్రేణులను కంటికి రెప్పలా కాపాడుకుంటాం**

**- నాయకులు, కార్యకర్తలు ఎవరూ బాధపడొద్దు, అధైర్య పడొద్దు**

**- రాబోయే ఎంపి,స్థానిక సంస్థల ఎన్నికలపై హనుమకొండలో ముఖ్య కార్యకర్తలతో సమావేశం**

**హన్మకొండ జిల్లా /నక్కలగుట్ట /అక్షరం న్యూస్ :**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన దరఖాస్తుల కార్యక్రమం ప్రజల నుంచి వ్యక్తమైన అనేక సందేహాలకు ఎలాంటి సమాధానమివ్వకుండానే ముగిసిందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.ఆదివారం హనుమకొండలోని తన నివాసంలో నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలో ప్రస్తుత పరిస్థితులపై సమీక్షించాడు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ..తెలంగాణను సాధించుకొని గత పదేళ్లు అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పాలన సాగించిందని రాజకీయాలలో గెలుపోటములు సహజం అని తెలిపారు. అధికారంలో లేకపోయినా ప్రజా సమస్యల పట్ల పోరాటం కొనసాగిస్తామని వెల్లడించారు.పరకాల నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగేలా చూస్తామని పేర్కొన్నాడు.పరకాల బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు ఎవరూ బాధ పడవద్దు, అధైర్యపడొద్దని కోరాడు. పార్టీ నాయకులను, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని తెలిపాడు. పదవిలో ఉన్నా లేకపోయినా నియోజకవర్గ ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, వారి కష్ట సుఖలలో తోడుగా ఉంటానని హామీ ఇచ్చాడు.నియోజకవర్గంలో పార్టీ బలోపేతం చేయడమే ప్రథమ కర్తవ్యం అని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ నాయకులను కార్యకర్తలను సర్పంచులుగా,ఎంపిటిసి లుగా గెలిపించుకునేలా కార్యచరణ రూపొందించుకొని ముందుకు వెళదాం అని ప్రతి నిత్యం ప్రజల సమస్యలపై పోరాడుతానని త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరేద్దం అని అన్నాడు.కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలని నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి కొనసాగించాలని అన్నారు.గృహలక్ష్మి పథకంలో లబ్దిపొందిన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరాడు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,బి.ఆర్.ఎస్.నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు శ్రీరాముడి అక్షింతలు

- మంగళహారతులతో స్వాగతం పలికిన మహిళలు



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా),జనవరి 7, అక్షరం న్యూస్:** సుల్తానాబాద్ పట్టణంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం నుండి అయోధ్య రాముల వారి అక్షింతలతో పాత జెండా, శివాలయం,పోలీస్ స్టేషన్ మీదుగా ఇంటింటికి అక్షింతల పంపిణీ కార్యక్రమం జరిగింది. పూజారి సామిత్రి శ్రావణ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మునిసిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమతా కృష్ణ పాల్గొన్నారు, ఆర్యవైశ్య సంఘం నాయకులు వోల్లాల అంజయ్య, కొమురవెల్లి రవీందర్, కొమురవెల్లి హరీష్, వోల్లాల రాజు లు ఇంటింటికి అక్షింతలు పంపిణీ చేశారు, శివాలయం లో పూజారులు వల్ల కొండ మహేష్ , రమేష్ లు ప్రత్యేక పూజలు చేశారు, ఈ కార్యక్రమంలో శివాలయం చైర్మన్ అల్లంకి సత్యనారాయణ, వాసవి మాత దేవాలయం చైర్మన్ చకిలం మారుతి, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్, ఆర్యవైశ్య సంఘం నాయకులు, సభ్యులు, మహిళలు, భక్తులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు, ఈ ఊరేగింపులో శ్రీరామ జయరామ అంటూ పాడిన పాటలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## ఎమ్మెల్యే రాగమయిదయానంద్ లను సన్మానించిన అనుమోలు కృష్ణ..



**ఖమ్మం/ తల్లాడ జనవరి 7 (అక్షరంన్యూస్):** సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయిదయానంద్ దంపతులను తల్లాడ మండల కాంగ్రెస్ యువ నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు అనుమోలు కృష్ణ వారిని శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత తల్లాడకు వచ్చిన సందర్భంగా సన్మానం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గౌడ సంఘం సత్తుపల్లి నియోజకవర్గ నాయకులు రావుల గోపి గౌడ్, బొమ్మగాని రామనాథం, సమ్మెట రామకృష్ణ, తదితరులు ఉన్నారు.

## ఉప ముఖ్యమంత్రి ని కలిసిన బీపీ నాయక్..



**ఖమ్మం/ వైరా జనవరి 6 (అక్షరంన్యూస్)మధిర:** ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ని తన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు బీపీ నాయక్, పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్. ఈ సందర్భంగా నూతన సంవత్సరం శుభాకాంక్షలను తెలియజేశారు, అనంతరం కిషోర్ కుమార్ సూచనలతో స్థానిక సమస్యలను ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ నాయకులు భూక్యా భద్రు నాయక్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాగమయి దయానంద్ దంపతులను సన్మానించిన.. తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ఖమ్మం/ తల్లాడ జనవరి 7 (అక్షరంన్యూస్):** సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ దంపతులను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం సన్మానించారు. తల్లాడలో వేమి శెట్టి నాగన్న వారి మిల్లు వద్ద జరిగిన ఓ కార్యక్రమంలో ఎమ్మెల్యే దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు వడ్డే రామారావు వారిని శాలువాలు, పూలమాలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కాపా సుధాకర్, పట్టణ అధ్యక్షుడు దగ్గుల నాగిరెడ్డి ఎంపీటీసీ దగ్గుల రఘుపతి రెడ్డి, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, సొసైటీ డైరెక్టర్ గోవింద్ శ్రీనివాసరావు, కొమ్మినేని వెంకటేశ్వరరావు, దుండేటి వీరారెడ్డి, గణేశుల రవి, ఎర్రి నరసింహారావు, పైడిపల్లి రవి, మూకర ప్రసాద్, కోటగిరి విద్యాసంస్థల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, కేతేపల్లి భాస్కర్ రావు, ధారా శ్రీను వాసరావు, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, పొట్టేటి జనార్దన్ రెడ్డి, అనుమోలు కృష్ణ, రావుల గోపి గౌడ్, పాల్గొన్నారు.

# గెలుపొందిన క్రికెట్ జట్టుకి బహుమతులు అందించిన ఎమ్మెల్యే



**పెద్దపల్లి టౌన్ జనవరి 07 అక్షరం న్యూస్:** పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ కప్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు పాల్గొన్నారు అనంతరం ఫైనల్లో విజేతగా నిలిచిన క్రికెట్ జట్టు మొదటి బహుమతి గోదావరిఖని మరియు ద్వితీయ బహుమతి పెద్దపల్లి జట్లకి బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్లకు 14 మండలాల నుంచి జట్లు పాల్గొన్నాయని ఈ పోటీలో గోదావరిఖని జట్టు ప్రథమ స్థానం పెద్దపల్లి జట్టు ద్వితీయ స్థానం సాధించగా పలువురు క్రీడాకారులు తమ ప్రతిభతో మెడల్స్ రాబట్టుకున్నారని ఆనందం వ్యక్తం చేశారు అలాగే యువత క్రీడలలో రాణించి తమకంటూ గుర్తింపు పొందాలని తెలిపారు అలాగే స్వర్ణకార సంఘం అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులుగా జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు రంగు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి రామోజు రాజు కేంద్ర సెన్సార్ బోర్డ్ సభ్యులు రంగు భాస్కర చారి తాసిల్దార్ కత్రోజు రమేష్ స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షులు బసవపాత్రుని వెంకట నర్సయ్య రాష్ట్ర నాయకులు రామ్ నర్సయ్య కట్టరాజనం రంగు శ్రీనివాస్ కందుకూరి ప్రకాష్ రావు పెద్దన్న గడ్డం వెంకటేశ్వర్లు దేవరకొండ వెంకటేశ్వర్లు దేవరకొండ రాజు పెద్దపల్లి గోదావరిఖని బులియన్ అధ్యక్షులు కట్ట సదానందం గుగ్గిల రవీంద్ర చారి పెద్దపల్లి పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు విజయగిరి శ్రీనివాస్ తో పాటు వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమాకారులపై కేసులు ఎత్తివేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్



- కెసిఆర్ ప్రభుత్వం ఉద్యమకారులను పట్టించుకున్న దాఖలు లేవు
- ఉద్యమకారుల కృతజ్ఞత సభలో ఎమ్మెల్యే ఎమ్మెల్యే విజయరమణారావు

**పెద్దపల్లి టౌన్ జనవరి 07 అక్షరం న్యూస్:** తెలంగాణ ఉద్యమ సమయంలో ముఖ్యపాత్ర పోషించిన ఉద్యమకారులపై అనేకమైన కేసులు పెట్టిన వారిపై ఉన్న కేసులను ఎత్తివేయలేదని అలాగే వారిని పట్టించుకున్న పాపాన పోలేదని బిఆర్ఎస్ ప్రభుత్వం పై మండిపడ్డారు ఎమ్మెల్యే విజయరమణారావు పెద్దపల్లి పట్టణంలోని నందన గార్డెన్స్ లో నిర్వహించిన ఉద్యమకారుల కృతజ్ఞత సభ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ తెలంగాణ కోసం ఉద్యమకారులు చేపట్టిన ఆందోళనల పోరాటాల ఫలితంగానే నేడు తెలంగాణ రాష్ట్రం సహకారం అయింది అని తెలంగాణ రాష్ట్రంలో గత పాలకులు ఉద్యమకారులను పట్టించుకొని పాపనపోలేదని అన్నారు ఉద్యమ సమయంలో తమ జీవితలను త్యాగం చేసి ప్రాణాలను కూడా లెక్కచేయకుండా ప్రజలను ఏకతాటిపై నడిపారన్నారు మరియు తెలంగాణ రాష్ట్రం వస్తే ఉద్యమకారుల జీవితంల్లో వెలుగు వస్తాయి అని అనుకుంటే అన్యాయం మాత్రమే జరిగింది అని అలాగే కాంగ్రెస్ ప్రభుత్వంలో తెలంగాణ ఉద్యమకారులకు తగిన గౌరవం ఉంటుందని తెలిపారు ఉద్యమకారుల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తాం అని అలాగే కాంగ్రెస్ పార్టీ అంటేనే ఉద్యమకారుల పార్టీ అన్నారు ఉద్యమం సమయంలో మీపై ఉన్న మీపై ఉన్న కేసులను గత ప్రభుత్వం పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయినా వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీపై ఉన్న కేసులను ఎత్తివేయడం జరిగింది అన్నారు త్వరలో మిగితా కేసులను కూడా ఎత్తివేస్తాం అని అన్నారు కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు అండగా ఉంటుంది అని తెలిపారు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలలో ఉద్యమకారులకు పెద్ద పీట వేసింది అని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈకార్యక్రమంలో రాష్ట్ర ఉద్యమకారుల సంఘం చైర్మన్ సీమ శ్రీనివాస్ గుండేటి ఐలయ్య యాదవ్ పార్లమెంట్ కన్వీనర్ బత్తుల శంకర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం మాడ నారాయణ రెడ్డి పిడి కృష్ణ ఆంజనేయ రావు కళాకారులు తూముల రాజయ్య ఈర్ల సురేందర్ మత్రత్ ధనుంజయ్ చంద్రకళ పెద్దపల్లి పార్లమెంట్ ఉద్యమకారులు మరియు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలపై కక్ష సాధింపు చర్యలను చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం

- మాజీ ఎమ్మెల్యే పెద్ది

**వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్/ జనవరి 7 అక్షరం న్యూస్:** నర్సంపేట బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ:







- నర్సంపేట నియోజకవర్గ, రాష్ట్ర ప్రజలపై కక్ష సాధింపు చర్యలను చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం...
- గత ప్రభుత్వం నర్సంపేట నియోజకవర్గానికి తీసుకు వచ్చిన సుమారు రూ. 300 కోట్ల నిధులను ఆపే ప్రయత్నం చేస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం.
- ఈ సందర్భంగా నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ని నేను అడుగుతున్నా...
- నర్సంపేట నియోజకవర్గంలో శాఖల పరంగా వచ్చిన ప్రతి అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించండి.
- అభివృద్ధి పనులను కొనసాగించే దమ్ము లేదా?.. పనులపై సమీక్ష జరిపే ధైర్యం లేదా?
- గత ప్రభుత్వంలో తీసుకువచ్చిన అభివృద్ధి పనులను ఆపే ప్రయత్నం ఎందుకు చేస్తున్నారు.
- గత ప్రభుత్వంలో ప్రజలకు గృహాలక్ష్మి పథకం ద్వారా మంజూరై, ప్రొసిండింగ్స్ వచ్చినటువంటి 2783 ఇండ్లకు సంబంధించి పనులను నిలిపివేయమన్నారు.
- బీఆర్ఎస్ ప్రభుత్వంలో జీవో నెంబర్ 346 ద్వారా రూ. 75 కోట్లతో ప్రత్యేకంగా నర్సంపేట నియోజకవర్గానికి వ్యవసాయ యాంత్రీకరణ ప్రాజెక్టును తీసుకురావడం జరిగింది.
- అందులో రూ.16 కోట్లు ఖర్చు చేయగా, మిగతా రూ. 59 కోట్ల నిధులు వెనుకకు పోవడం దురదుష్టకరం...
- ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 6 వేల మంది రైతులు లబ్దీపొందారు.
- ఈ ప్రాజెక్టు ద్వారా ఎక్కువ లబ్ది పొందింది మీ కాంగ్రెస్ పార్టీ వారే...
- రైతులకు ఉపయోగపడే ఈ సబ్సిడీ పైలెట్ ప్రాజెక్టును ఆపేయాలని కుట్ర చేస్తున్నారు.
- అంతేగాక నియోజవర్గంలోని 1100 మందికి దళితబందు, 289 మందికి బీసీ బందు చెక్కులు, 100 మందికి ముస్లిం మైనారిటీ చెక్కులను ఆపి లబ్ధిదారుల నోట్లో మట్టి కొట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం.
- వీటితో పాటు సడిఎఫ్ గ్రాంట్ కింద జీవో నెంబర్లు: 369, 384, 452 ద్వారా 822 పనులకు (వి.వో . మహిళా కమ్యూనిటీ భవనాలు, కల్వర్టులు, చర్చీలు, మజీద్ ల మరమ్మత్తు పనులు మొదలగునవి) గాను మంజూరైన రూ.44 కోట్ల నిధులను నిలిపివేయడం నియోజకవర్గ అభివృద్ధిని నిరోధించడమే...
- ట్రైబల్ వెల్ఫేర్ శాఖ నుండి జోవో నెంబర్ 242 ద్వారా, ఆర్ అండ్ బి శాఖ నుండి జీవో నెంబర్: 260 ద్వారా, పంచాయతీ రాజ్ శాఖ నుండి జీవో నెంబర్: 517 ద్వారా నియోజకవర్గంలోని బిటి %ఆ% సిసి రోడ్ల నిర్మాణం పనులు కోసం మంజూరైన రూ. 113 కోట్ల నిధులను ఆపాలని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభివృద్ధికి అడ్డుపడడమే...
- మహిళా సంక్షేమం కోసం ప్రత్యేకంగా ఉచిత కుట్టు మిషన్ల శిక్షణా కార్యక్రమ%శీ% ద్వారా నెక్కొండ మండలంలో 500 మందికి కుట్టు మిషన్ల పంపిణీ చేశాం.
- నియోజకవర్గ మైనారిటీలకు మంజూరైన 100 ఉచిత కుట్టు మిషన్లు కూడా పంపిణీకి సిద్ధంగా ఉన్నాయి. వెంటనే వాటిని లబ్ధిదారులకు అందచేయాలి.
- ప్రజల సంక్షేమం కొరకు, నియోజకవర్గ అభివృద్ధికి కొరకు ఉపయోగపడే నిధులను నిలిపివేయాలని స్థానిక ఎమ్మెల్యే కి ఎవరైనా పిర్యాదు చేశారా? అని అడుగుతున్నా
- బీఆర్ఎస్ ప్రభుత్వంలో తీసుకువచ్చిన నిధులను ఖర్చు చేసి నర్సంపేట నియోజకవర్గాన్ని అభివృద్ధిని చేయండి.
- అభివృద్ధి నిధుల విషయంలో స్థానిక ఎమ్మెల్యే దొంతి సంబంధిత మంత్రులను సంప్రదించి వెనుకకు పోయిన నిధులను మళ్లీ తీసుకొచ్చి నియోజకవర్గ అభివృద్ధిని కొనసాగించాలి.
- లేకుంటే సంక్షేమ పథకాలను ఆపే ప్రయత్నం చేస్తే మాత్రం రానున్న రోజుల్లో పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలను చేపడుతాం. అన్నారు.

# ఎమ్మెల్యే గారూ... నియోజవర్గంలో మద్యం సిండికేట్ పై మీ వైఖరి ఏంటి...!?

-పదేళ్ల భూ కబ్జాలపై చర్యలు తీసుకుంటారా...
-పాల్వంచ మున్సిపాలిటీ ఎన్నికలపై ముందడుగు వేస్తారా...
-బీఎస్పీ జోనల్ ఇంచార్జ్ యెర్రా కామేష్...



**భద్రాద్రికొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/జనవరి 7/అక్షరం న్యూస్ :** పాల్వంచ,రామవరం,సుజాత నగర్ తదితర ప్రాంతాల్లో మద్యం వ్యాపారస్తులు సిండికేట్ గా ఏర్పడి నిర్వహిస్తున్న మద్యం సిండికేట్ వ్యాపారంపై ఎమ్మెల్యే కూనంనేని వైఖరి ఏంటో తెలపాలని బీఎస్పీ పార్లమెంట్ జోనల్ ఇంచార్జ్ యెర్రా కామేష్ ప్రశ్నించారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో మద్యం సిండికేట్ విచ్చల విడిగా నడుస్తోందని,ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ ధరలకు మద్యం అమ్ముతున్నారని, మామూళ్లకు అలవాటు పడిన అధికారులు ఎక్కువ ధరలకు మద్యం అమ్ముతున్న చూసి చూడనట్లు వ్యవహరిస్తారని ఆరోపించారు.కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకుని కొత్తగూడెం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యే కూనంనేని ముందు ఎన్నో సవాళ్లు ఉన్నాయని,పదేళ్లు అధికారం లో ఉన్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు అధికారం అడ్డుపెట్టుకుని విచ్చలవిడిగా భూకబ్జాలకు పాల్పడ్డారని,ఆ భూకబ్జాలకు వ్యతిరేకంగా ఒక్క బీఎస్పీ పార్టీ మాత్రమే పోరాటం చేస్తూ ముందుకు సాగిందని గుర్తు చేశారు. ప్రభుత్వ భూములను కబ్జా చేసిన వారిపై ఏవిధమైన చర్యలు తీసుకుంటారో స్పష్టం చేయాలన్నారు.పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించాలని ఇక్కడి ప్రజలు ఎన్నో ఏళ్లుగా కోరుకుంటున్నప్పటికీ ఆ డిమాండ్ ను పెడచెవిన పెడుతూ వస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పారిశ్రామిక ప్రాంతమైన పాల్వంచ అభివృద్ధి జరగాలంటే మున్సిపల్ ఎన్నికలు జరిపించి తీరాలన్నారు.ఈకార్యక్రమంలో సాయి, చెనిగారపూ నిరంజన్ కుమార్, నాగుల రవికుమార్, సందెలా సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# వైరా వ్యవసాయ మార్కెట్ అధికారులు అండదండలు మాకు ఉన్నాయి...





**- మేము ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదు...**
**- అనుమతులు లేకపోయినా అధికార యంత్రంగా ఉంది కదా..**

**ఖమ్మం/తల్లాడ జనవరి 7 ( అక్షరంన్యూస్):** మాకు మార్కెట్ అధికారులు అండ దండలు ఉన్నాయి, ఎవరు మమ్మల్ని ఎమి చెయ్యలేరు. అని అంటున్నా అనుమతులు లేని వ్యాపారులు నోట మాటలు వినిపిస్తున్నాయి. తల్లాడలో అనుమతులు లేని పత్తి కొనుగోలు వ్యాపారుల నోట మాట తల్లాడలో అనుమతులు లేకుండా ప్రభుత్వ ధనాన్ని లూటీ చేసే విధంగా పెద్ద ఎత్తున పత్తి కొనుగోలు కేంద్రాలు తల్లాడ నడిబొడ్డున ఏర్పాటు చేసి దందా కొనసాగిస్తున్నారు. మా దందాకు ఎవరు ఎలాంటి భయపడాల్సిన పని లేదని వైరా వ్యవసాయ మార్కెట్ అధికారులు అండదండలు మాకు పుష్కలంగా ఉన్నాయని, తల్లాడలో సరికొత్త నోటి మాట ఇప్పుడు ప్రతి నోట వినిపిస్తుంది. అధికారులు వచ్చేముందు మాకు సమాచారం ఇస్తారని వచ్చిన నామమాత్రంగా నోటీసులు ఇస్తారు తప్ప మాపై ఎలాంటి చర్యలు తీసుకోరని బహిరంగంగా అనుమతులు లేకుండా వ్యాపారం చేస్తున్న నిర్వాహకులు అనడం వెనక ఒక చీకటి ఒప్పందమే కొనసాగుతుందని చెప్పవచ్చును. వ్యవస్థను ప్రక్షాళన చేసి కోల్పోతున్న మార్కెట్ ఆదాయాన్ని పెంచవలసిన బాధ్యతగల అధికారులే అక్రమార్కులకు కొమ్ముకాస్తున్నారు అంటే ఒక్కసారి ఆలోచించాలి. ఒకపక్క ప్రభుత్వం అవినీతికి తావులేని పరిపాలన అందించాలని చెబుతూ ఉంటే దానికి విభిన్నంగా వైరా వ్యవసాయ మార్కెట్ అధికారులు పనిచేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అసలు అనుమతులు లేని పత్తి కౌంటర్ల వ్యవహారంపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. దీనిపై జిల్లా అధికారులు జోక్యం చేసుకొని నిగ్గు తేల్చాలి అని ప్రజలు కోరుతున్నారు.

# ఓదెల రైల్వే స్టేషన్లో సౌకర్యాల కల్పనకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి వినతి



**ఓదెల/ పెద్దపల్లి జనవరి 07(అక్షరం న్యూస్) :** ఓదెల మండల కేంద్రంలో గల రైల్వే స్టేషన్ స్థానిక ప్రముఖ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి దేవస్థానం కేంద్రానికి నిలయమని, ఈ స్టేషన్ లో భక్తులు మరియు ప్రయాణికుల సౌకర్యార్థం కొన్ని ఎక్స్ ప్రెస్ రైళ్లకు హాల్టింగ్స్ సౌకర్యం కల్పిస్తూ స్టేషన్లో సౌకర్యాలను మెరుగుపరచాలని కోరుతూ బిజెపి సీనియర్ నాయకులు తాటికొండ వెంకటేశ్వర్లు కేంద్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జి కిషన్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. 12 వేల జనాభా గలిగిన ఈ గ్రామంలోని దేవస్థానానికి వివిధ రాష్ట్రాల నుండి నిత్యం భక్తులు దర్శనార్థం వస్తుంటారని వారికి ఏకైక ప్రయాణ సౌకర్యం రైల్వే మాత్రమేనని వారు తెలిపారు. అంతేకాకుండా కాల్వ శ్రీరాంపూర్, ఓదెల సుల్తానాబాద్ మూడు మండలాలలోని వివిధ గ్రామాల ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థులకు ఈ స్టేషన్ ఒక ముఖ్య కేంద్రమని తెలిపారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన రైల్వేస్టేషన్లో ప్లాట్ ఫామ్ పైన షెడ్స్ లేవని , అనౌన్స్మెంట్ సౌకర్యం లేదని, సరియైన టాయిలెట్స్ గానీ మంచినీటి సౌకర్యం గాని లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. దూర ప్రాంత ప్రయాణికుల సౌకర్యార్థం స్టేషన్లో టికెట్స్ కంప్యూటర్ రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని , ప్రయాణికుల విశ్రాంతి కొరకు అన్ని హంగులతో భవన నిర్మాణం చేయాలని మరియు స్టేషన్ సమీపంలోనే గ్రామస్తుల నివాసాలు నెలకొన్నందున ఫ్లైఓవర్ నిర్మించాలని వారు కోరారు. దూర ప్రాంత ప్రయాణికుల సౌకర్యార్థం ఈ స్టేషన్ గుండా ప్రయాణించే పెద్దపల్లి తిరుపతి ఎక్స్ప్రెస్, జనతా ఎక్స్ప్రెస్, జి టి ఎక్స్ప్రెస్ లాంటి వివిధ సూపర్ ఫాస్ట్ రైళ్లకు హాల్టింగ్ సౌకర్యం కల్పించాలని మంత్రికి సమర్పించిన వినతి పత్రంలో వారు కోరారు.
ఈ కార్యక్రమంలో తాటికొండ కృష్ణమాచారి తో పాటు గ్రామ పూజారి మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ పాల్వంచ కిన్నెరసాని, వైరా కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం..







**ఖమ్మం/ వైరా జనవరి 7 (అక్షరంన్యూస్ ):**

ములకలపల్లి మండలం జగన్నాధపురం పంచాయతీలోని తోగ్గుడెం గ్రామం దగ్గరలో గల గోత్తికోయలు ఆవాస ప్రాంతంలో ఆదివారం లయన్స్ క్లబ్ ఆఫ్ పాల్వంచ కిన్నెరసాని ఆధ్వర్యంలో లయన్స్ కంటి ఆసుపత్రి వైరా వారి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లయన్స్ క్లబ్ అఫ్ పాల్వంచ కిన్నెరసాని అధ్యక్షులు లయన్ ఆర్ కేదారేశ్వరరావు, లయన్స్ కంటి ఆసుపత్రి వైరా నిర్వాహకులు లయన్స్ ఇంటర్నేషనల్ జిఎంటి కోఆర్డినేటర్ లయన్ ఉంద్రు శ్యాంబాబు నేతృత్వంలో డాక్టర్ల బృందంచే ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో ఆదివాసీలైన గొత్తె కోయలు మొత్తం 110 మంది కంటి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వారిలో 45మందికి కళ్లద్దాలు ఇవ్వగా 20 మందికి కంటి ఆపరేషన్లు అవసరమైనాయి. ఈ సందర్భంగా కంటి ఆసుపత్రి నిర్వాహకులు ఉంద్రు శ్యాంబాబు మాట్లాడుతూ మారుమూల అటవీ ప్రాంతంలో నివసిస్తున్న ఆదివాసీలకు కంటి వైద్యాన్ని అందించడం సంతోషంగా ఉందన్నారు. కంటి ఆపరేషన్లు అవసరమైన వారందరికీ త్వరలోనే ఆపరేషన్ చేస్తామని తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో ఉచిత వైద్యంతో పాటుగా బిపి, షుగర్ వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ లయన్ రేపాక ప్రసాదరావు, క్లబ్ ట్రెజరర్ లయన్ ఎండి రంజాన్, క్లబ్ సభ్యులు లయన్ పాండురంగా చారి, లయన్ కుంజా జగన్, అనుమల శ్రీనివాసరావు, మడకం సంతోష్ పాల్గొన్నారు.

# “ప్రజా పాలన” పై అపహాస్యం...!

**- శివుని పేరుతో బి.ఆర్.ఎస్ నాయకుని దరఖాస్తు**
**- ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నమా..?**
**- ఫిర్యాదులు అందిన పట్టించుకోని అధికారులు**




**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 7 (అక్షరం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం ప్రజలకు అభయహస్తం పేరుతో 5 గ్యారంటీలకు ప్రజల నుండి ప్రజా పాలన కార్యక్రమంతో దరఖాస్తులు స్వీకరించిన విషయం విధితమే. కానీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని కొంతమంది పనిగట్టుకుని అపహస్యం చేస్తుండటం మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముత్తారం గ్రామానికి చెందిన ఏనుగు వెంకట సురేందర్ రెడ్డి శనివారం గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో శివుడి పేరుతో దరఖాస్తు సమర్పించాడు. దరఖాస్తులో భార్య పేరు పార్వతి దేవిగా, కుమారులు కుమారస్వామి, వినాయకుడిగా రాసి, గృహలక్ష్మి, గృహజ్యోతి, రైతుబంధు, ఇందిరమ్మ గృహానికి దరఖాస్తు చేశాడు. ఈ దరఖాస్తుకు అధికారులు సైతం రశీదు ఇచ్చారు. దీన్నిబట్టి చూస్తే అధికారులు దరఖాస్తును పరిశీలించకుండానే స్వీకరించినట్లు తెలుస్తోంది. ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంపై ప్రతిపక్షాలు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని మండల కాంగ్రెస్ నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. దేవుని పేరుతో దరఖాస్తు సమర్పించిన వెంకట సురేందర్ రెడ్డి పై అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావుతీస్తుంది. ప్రభుత్వ కార్యక్రమాలకు చెడ్డపేరు తీసుకువచ్చే ప్రయత్నంలో భాగంగా, జరిగిన ఘటన నిదర్శమని పలువురు ఆరోపిస్తున్నారు.

## ప్రజా పాలన కార్యక్రమంలో 11580 దరఖాస్తులు

**- ఎంపీపీ**



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జనవరి 07 అక్షరం న్యూస్:** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలో ప్రజాపాలన కార్యక్రమంలో మండల మొత్తం 11,580 దరఖాస్తులు రావడం జరిగిందని రామగిరి ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ తెలియజేశారు. ఇంకా ఎవరైనా ఆధార్ కార్డు లేక ఉన్నవారు ఉంటే ఈనెల 17వ తేదీ రోజు వారికి రామగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అర్జీ చేసుకోవచ్చు అని తెలిపారు , తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా ఆరు గ్యారంటీలను అమలు చేసే దిశలో భాగంగా కాంగ్రెస్ పార్టీ కొలువుతీరిన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద పది లక్షలు రూపాయలు బీమా ని ప్రవేశపెట్టడం జరిగింది. ప్రతి నాలుగు నెలకొకసారి ఈ ప్రజాపాలన కార్యక్రమం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.. తెలంగాణ రాష్ట్ర ఐటీ, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు కి అలాగే రామగిరి మండలంలోని అన్ని శాఖల అధికారులకు ప్రజాప్రతినిధులకు, పోలీస్ శాఖ కి, ప్రెస్ , మీడియా , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు, కార్యకర్తలకు, ప్రజాపాలన కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు..

## స్వస్తిక్ జనరిక్ ఫార్మసీ క్యాలెండర్ ను ఆవిష్కరించిన పొన్నం



**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 7 (అక్షరం న్యూస్):**(హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలో స్వస్తిక్ జనరిక్ ఫార్మసీ క్యాలెండర్ ను రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫార్మసీ నిర్వాహకుడు ఉడుత శ్రీనాథ్ మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా ఫార్మసీ క్యాలెండర్ ను ఆవిష్కరించడం పట్ల హర్షం వ్యక్తం చేశాడు. స్వస్తిక్ జనరిక్ ఫార్మసీ యందు నాణ్యమైన మందులు అతి తక్కువ ధరకు లభిస్తాయని స్పష్టం చేశాడు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు గజ్జల సురేష్, పోగుల శ్రీకాంత్, చిట్కూరి అనిల్,జక్కుల అనిల్, గుడికందుల రాజు,తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన డాక్టర్ మట్టా దయానంద్..



**ఖమ్మం/ తల్లాడ జనవరి 7 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలంలోని కలకోడిమ గ్రామానికి చెందిన ఆదూరి బాబు, నాగలక్ష్మి కుమార్తెల ఓణీల అలంకరణ వేడుక ఆదివారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరై ఆ చిన్నారులకు అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆధూరి దాసు రావు, మండల కాంగ్రెస్ నాయకులు వడ్డే రామారావు, పసుమర్తి చందర్ రావు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఓదెల వాసికి పీహెచ్డీ డాక్టర్ రేట్ అవార్డు




**ఓదెల/ పెద్దపల్లి జనవరి 07(అక్షరం న్యూస్) :** జనవరి 5 శుక్రవారం జేఎన్టీయూ హైదరాబాద్ లో జరిగిన స్నాతకోత్సవంలో ఓదెల గ్రామానికి చెందిన మాటేటి వెంకటలక్ష్మీ - రాజనర్సయ్య కుమారుడు డాక్టర్ మాటేటి అశోక్ భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చైర్మన్ డాక్టర్ సోమనాథ్ చేతుల మీదుగా పీహెచ్డీ డాక్టరేట్ అవార్డ్ ప్రదానం చేశారు ఇట్టి పరిశోధన కు గైడ్ గా వ్యవహరించిన జూకంటి రాజు ఆధ్వర్యంలో “ప్రొ వేసిక్యూలర్ బేస్డ్ కాల్లోయ్డల్ కారియర్స్ ఫర్ ట్రాన్స్ డెర్మల్ డ్రగ్ డెలివరీ” అనే అంశం పై పరిశోధన చేసినందుకు డాక్టరేట్ అవార్డ్ ప్రదానం చేయడం చాలా సంతోషంగా ఉందని ఓదెల గ్రామానికి చెందిన తన స్నేహితులు నాయకులు ఆనందం వ్యక్తం చేశారు అదేవిధంగా రాజుకు శుభాకాంక్షలు తెలియజేశారు

## మంత్రి పొంగులేటికి ఆహ్వాన పత్రిక అందించిన వైయస్ షర్మిల..



**ఖమ్మం/ తల్లాడ జనవరి 7 (అక్షరంన్యూస్):** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని కలిసిన వైఎస్ షర్మిల ఆదివారం హైదరాబాద్ లో ని పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాధురీ వారి ఇంటికి వెళ్ళి తన కుమారుని నిశ్చితార్థం, వివాహానికి కుటుంబ సమేతంగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని ఆహ్వాన పత్రిక అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకురాలు వైఎస్ షర్మిల ...

## జాతీయ స్థాయి కబడ్డీ రేఫారీలుగా మండల వ్యాయామ ఉపాధ్యాయులు



**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 7 (అక్షరం న్యూస్):** జాతీయ పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఈనెల 7 నుండి 10 వరకు కామారెడ్డి జిల్లాలో జాతీయ క్రీడలు జరగనున్నాయి. ఈ పోటీలకు రెఫరీలుగా మండలం నుండి ఇద్దరు వ్యాయామ ఉపాధ్యాయులు ఎంపికయ్యారు. భీమదేవరపల్లి మండల కేంద్రానికి చెందిన పచ్చునూరి సునీల్ కుమార్, సాతూరి చంటి లను ఎంపిక చేసినట్లు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి రామ్ రెడ్డి, జిల్లా కార్యదర్శి దస్రు నాయక్ తెలిపారు. మండలంలోని కొత్తకొండ, వంగర ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో సునీల్ కుమార్, చంటి లు వ్యాయామ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. జాతీయ క్రీడలకు రెఫరీలు గా ఎంపిక కావడం పట్ల భీమదేవరపల్లి మండల కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ మాచర్ల కుమారస్వామి, తోటి ఉపాధ్యాయులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## ఇంటింటికి అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ



**జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ ) జనవరి 7:** రామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో అయోధ్య నుంచి వచ్చిన పూజిత అక్షింతలను ఆదివారం మండల కేంద్రంలో ప్రతి ఇంటికి పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయం నుంచి మండం లోని వివిధ గ్రామాలకు చెందిన సీతారామ భజనమండలి సభ్యులు శ్రీరామ నామస్మరణ కీర్తనలను భక్తిభావంతో అలపిస్తుండగా ఎంపిటీసీ పేర్నె ఉషరవి తదితరులు అయోధ్య రాముడి పూజిత అక్షింతలను వాడవాడల తిరుగుతూ ఇంటింటికి అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిటీసీ పేర్నె ఉషరవి మాట్లాడుతూ ఈ నెల 22న అయోధ్యలోని రామమందిరం ప్రారం భోత్సవం జరుగుతున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకోని ఇప్పుడు అందజేసిన అక్షింతలను కుటుంబంలోని ప్రతి ఒక్కరు ఆ రోజున తలపై చల్లుకొని భక్తిభావంతో కూడిన తన్మయత్వం పొందాలని అన్నారు. కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు మంచాల రవిందర్. ఆర్ఎస్ఎస్ మండల ఖండ కార్యవాహ పడకంటి రవిందర్, అంబటి బాలరాజు, లింగంపల్లి కిషన్ జి, దేవరరాజు, మంతెన ఉప్పలయ్య, కూరెల్లి వేద కుమార్, పోకల పోషనాథం, మల్కాపురం శ్రీకాంత్, పేర్ని మధు,మరాటి జంపయ్య,వినయ్ కుమార్, దుస్స ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు

## ఆటో కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతా : కొత్వాల



**భద్రాద్రి జిల్లా /పాల్వంచ/ జనవరి.07/ అక్షరం న్యూస్:** ఆటో కార్మికులు గత నెల రోజులుగా అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెల్తామని డీసీఎంఎస్ వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఆటో కార్మికుల సమస్యలపై పాల్వంచ దమ్మపేట సెంటర్ లోని శ్రీ శ్రీనివాస ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రదర్శన నిర్వహించారు. దమ్మపేట సెంటర్ నుండి పాత పాల్వంచలోని కొత్వాల ఇంటివరకు ప్రదర్శనగా వెళ్లి ఆయనకు వినతి పత్రం సమర్పించారు. ప్రభుత్వం ఆచరిస్తున్న మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం పథకం వలన ఆటోలకు గిరాకీ లేకుండాపోతున్నదని, ఆటో నే జీవనాధారంగా బ్రతుకుతున్న తమ జీవితాలు అగమ్యగోచరంగా తయారైందని ఆటో యూనియన్ నాయకులు కొత్వాలకు వివరించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ఆటో కార్మికుల సమస్యలను జిల్లాకు చెందిన మంత్రులు భట్టి, పొంగులేటి, తుమ్మల వారి దృష్టికి తీసుకువెల్తామని, వారి ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సమస్యను వివరించనున్నామన్నారు. ఆటో కార్మికుల దిగులుపడాల్సిన అవసరం లేదని, త్వరలోనే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని కొత్వాల తెలిపారు.

ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీనివాస ఆటో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు చెన్నూరి రాము, మంద మురళి, అగ్నిమండల భాస్కరరావు, గండూరి శ్రీనివాసరావు, ఎస్. కె. జానీ, టి. అనిల్, ఎన్. గిరి, ఎస్. కె.మున్నా, కొచ్చర్ల విజయ్, పంపన రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# మే నెలాఖరు కల్లా సీతారామ కాలువల పనులు పూర్తి చేయాలి..

**- సత్తుపల్లి, పాలేరు టన్నెల్ నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేయాలి..**
**- సీతారామ ఎత్తిపోతల పథకంపై ఉన్నతస్థాయి సమీక్ష లో మంత్రి తుమ్మల..**



**ఖమ్మం/ తల్లాడ జనవరి 7 (అక్షరంన్యూస్):** ఈ ఏడాది మే నెలాఖరు కల్లా సీతారామ కాలువల పనులు అన్నీ పూర్తి చేయాలని వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నీటి పారుదల శాఖ అధికారులకు ఆదేశించారు. ఇరిగేషన్ ప్రాజెక్టులపై సమీక్షసందర్భంగా సీతారామ పనుల పురోగతి, చేపట్టాల్సిన కార్యాచరణపై ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మంత్రి తుమ్మల పలు కీలక సూచనలు చేశారు.

ఈ సందర్భంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు సాగు నీరందించే ఉద్దేశంతో చేపట్టిన సీతారామ ప్రాజెక్టుపై సుదీర్ఘంగా సమీక్షించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరారవు మాట్లాడుతూ..పెండింగ్ లో ఉన్న సీతారామ ప్రాజెక్టు పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని మంత్రి తుమ్మల అధికారులకు ఆదేశాలుజారీ చేశారు. అనుకున్న స్థాయిలో పనుల్లో వేగం పెంచితే ఈ ఏడాదిలోనే వైరా ప్రాజెక్టు, లంకా సాగర్, ఎన్నెస్పీ ఆయకట్టులోని సుమారు లక్షా 60 వేల ఎకరాలకు సాగు నీరు అందించే విధంగా పనులు పూర్తి చేయాలి. ఇప్పటికే ప్రాజెక్టుకు సుమారు రూ.7500 కోట్లు ఖర్చు చేశారని అన్నారు. సీతారామ ప్రాజెక్టు కు సంబంధించి మూడు పంప్ హౌజ్ లు ఇప్పటికే పూర్తయ్యాయని తెలిపారు. ఏన్కూరు వద్ద లింకు కెనాల్ పనులకు టెండర్లు పూర్తి చేసి పనులు మొదలుపెట్టి వేగంగా పూర్తి చేయాలని సూచించారు. సుమారు రూ.70 కోట్లతో ఈ పనులుపూర్తి చేస్తే వచ్చే సీజన్ లోనే

వైరా ప్రాజెక్టు, లంకసాగర్, బేతుపల్లి పరిధిలో ఆయకట్టుకు నీరందించే అవకాశం ఉందన్నారు. ఇటీవల గండుగులపల్లిలో జరిగిన సమావేశంలో సమీక్షించిన అంశాలను ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి మంత్రి తుమ్మల తీసుకెళ్లగా.. సంబంధిత పనులను దశల వారీగా ప్రాధాన్యతను బట్టి పూర్తిచేసి మే నెలాఖరు కల్లా పూర్తి చేయాలని మంత్రి ఉత్తమ్ అధికారులను ఆదేశించారు. యాతాలకుంట భూసేకరణ పూర్తయితే సత్తుపల్లి టన్నెల్ ద్వారా లంకసాగర్, బేతుపల్లి కెనాల్ కు

ఈ సీజన్ లోనే సాగునీరు అందించే అవకాశం ఉందని తుమ్మల తెలిపారు. సీతారామ కాలువల పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మే నెలాఖరు కల్లా అన్ని ప్రాంతాల్లో కాలువల నిర్మాణ పనులు పూర్తి చేయాలని సూచించారు.ఏన్కూరు వద్ద కాలువ పనులు పూర్తి చేస్తే..అక్కడి నుంచి వైరా ప్రాజెక్టుకు లింకు కెనాల్ కలిపే పనులు చేపట్టవచ్చని ..ఈ పనులకు సంబంధించి వెంటనే టెండర్లు ఆహ్వానించాలని నీటి పారుదల శాఖ అధికారులకు మంత్రి తుమ్మల సూచించారు.

ఈ పనులు పూర్తయితే..సీతారామ ద్వారా నీరు ఎన్నెస్పీ ఆయకట్టుకు నీరు అందించేందుకు మార్గం సుగమం అవుతుందన్నారు. లింకు కెనాల్ పనులు పూర్తి చేస్తే..వైరా జర్వాయర్ తోపాటు లంకాసాగర్ కు నీరు ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. సత్తుపల్లి ట్రంకు కెనాల్ కు సంబంధిచి భూ సేకరణకు చెల్లించాల్సిన రూ.12కోట్లు చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. భూసేకరణ నిధులు చెల్లించి వెంటనే పనులు చేపడితే యాతాలకుంట ట్రంకు పనులు పూర్తి చేయవచ్చని సూచించారు. అదేవిధంగా పాలేరు టన్నెల్ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పాలేరు టన్నెల్ ద్వారా పాలేరు రిజర్వాయర్ కు సైతం నీరు అందించే అవకాశం ఉంటుందని అధికారులకు సూచించారు. పై పనులన్నీ పూర్తి చేస్తే వైరా రిజర్వాయర్ కింద లక్షా 60 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించవచ్చని మంత్రి తుమ్మల అభిప్రాయపడ్డారు. ఈ సమీక్ష సమావేశంలో రెవెన్యూశాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, నీటి పారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# మల్కాపూర్‌లో నవగ్రహ పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే





**జ్యోతి నగర్ డిసెంబర్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:**


ఎన్టిపిసి మల్కాపూర్ గ్రామంలోని అభయాంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం నవగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్, మనాలి ఠాకూర్ దంపతులు పాల్గొన్నారు. ఆలయ పూజారులు నవగ్రహ ప్రతిష్ట పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమం కి హాజరైన స్థానిక టిఆర్ఎస్ నాయకుడు పొన్నం విజయ్ గౌడ్ ఆలయానికి పదివేల రూపాయలు అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేష్ ఆసిఫ్ పాషా రవి అబ్దుల్లా రహీం శంకర్ భాగ్యలక్ష్మి వెంగళ బాబు తదితరులు పాల్గొన్నారు .

# కాళేశ్వరం అవినీతిపై కేంద్ర ప్రభుత్వం నోరు మెదపకపోవడం శోచనీయం..

**- బీఆర్ఎస్ కు ఏటీఎంలా మారిన కాళేశ్వరం ప్రాజెక్ట్..**
**- తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ పై ఎవరూ పోటీ చేయొద్దు...**
**- ఖమ్మంజిల్లా లక్ష్మీపురంలో డిప్యూటీ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**





**ఖమ్మం/వైరా జనవరి 7 (అక్షరం న్యూస్):** తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీని మన రాష్ట్రం నుంచి పార్లమెంటు స్థానానికి పోటీ చేయాలని కోరినట్లు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లా వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సోనియా గాంధీ పోటీ చేసే పార్లమెంటు స్థానం నుంచి తెలంగాణపై నిజమైన ప్రేమ ఉన్న ఏ పార్టీలు పోటీ చేయోద్దన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణాన్ని ఈ విధంగా తీర్చుకోవాలన్నారు.

బిఆర్ఎస్ పార్టీకి కాళేశ్వరం ఏటీఎం లాగా మారిందని ప్రధానమంత్రి మోడీ, హోం మంత్రి అమిత్ షా లు వ్యాఖ్యలు చేశారన్నారు.

కాళేశ్వరం నిర్మాణంలో దోపిడీ జరిగిందని కేంద్ర దర్యాప్తు సంస్థలు, ఏజెన్సీలు ఇచ్చిన సమాచారం ప్రకారమే మోడీ, అమిత్ షా లు మాట్లాడి ఉండవచ్చు అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి దగ్గర కాళేశ్వరం దోపిడి గురించి పూర్తి సమాచారం ఉన్నప్పటికీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలోని బిఆర్ఎస్ కేంద్రంలోని బిజెపి కుమ్మక్కయ్యారు కాబట్టే కాళేశ్వరంపై కేంద్ర ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. రాష్ట్ర బిజెపి నాయకులు బాధ్యత లేనట్టుగా నోటికొచ్చినట్టు మాట్లాడటం సరికాదన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు, ప్రతి ఒక్కరి బ్యాంకు ఖాతాలో 15 లక్షల నగదు జమ, నోట్ల రద్దు సమయంలో బయటికి తీస్తానన్న నల్లధనం గురించి బిజెపి నాయకులు సమాధానం చెప్పాలన్నారు. మోసం మోసమని బతికే బిజెపి లాగా కాంగ్రెస్ ఉండదన్నారు. రాష్ట్రంలో చిన్న భిన్నంగా ఉన్న పాలన వ్యవస్థను దాడిలో పెట్టి జవాబుదారి పాలన అందిస్తున్నామన్నారు.

గత ఐదు సంవత్సరాల నుంచి ఉద్యోగులు

21వ తారీకు వరకు జీతాలు తీసుకున్న దుస్థితి నుంచి మొదటి వారంలోనే జీతాలు ఇచ్చే ఆర్థిక స్థితిని మెరుగుపరిచాం అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ఆర్థిక అరాచకత్వంపై

శ్వేత పత్రం విడుదల చేసామన్నారు.

విద్యుత్తు ఉత్పత్తి సరఫరా జెన్కో, ట్రాన్స్ కో, డిస్కో లో ఉన్న అప్పులను బయట పెట్టామన్నారు. వ్యవసాయ శాఖలో సమీక్ష

చేసి ప్రజలకు జవాబుదారీగా భూసార పరీక్షలు పెంచి రైతులకు అధికార యంత్రాంగం అందుబాటులో ఉండే విధంగా సమయాత్తం చేశామన్నారు. కాళేశ్వరం కార్పొరేషన్ పేరిట లక్ష కోట్లు అప్పు తెచ్చి అధోగతి పాలు చేసిన కాళేశ్వరం గురించి వాస్తవాలు బయట పెట్టామన్నారు. మిషన్ భగీరథలో జరిగిన అవకతవకలపై నివేదిక తయారవుతున్నది త్వరలో బయటపెడతామ్మనారు.

పోలీస్ వ్యవస్థను ప్రక్షాళన చేసి అతిపెద్ద సవాల్గా మారిన డ్రగ్స్ నిరోధానికి పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేయడంతో పాటు ఆర్థిక సహాయ సహకారాలు అందించి ఆ శాఖ కావాల్సిన నిధులను మంజూరు చేశామన్నారు.

6 గ్యారంటీలలో భాగంగా మహాలక్ష్మి పథకంలో ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని ప్రారంభించి ఇప్పటి వరకు 6.50 కోట్ల మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించామన్నారు.

ఆరోగ్యశ్రీ కింద పది లక్షల రూపాయలకు సాయాన్ని పెంచి పేదలకు వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చామన్నారు.

విద్యా వైద్య ఉపాధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిన ప్రణాళిక సంఘాన్ని తిరిగి పునరుద్ధరణ చేసాం ఆ శాఖకు సీనియర్ ఐఏఎస్ అధికారిని సెక్రటరీగా నియమించామన్నారు.

హార్దిక వనరులను సక్రమంగా ప్రణాళిక బద్ధంగా రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం వెచ్చించడానికి నాంది పలికామన్నారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున పరిశ్రమల స్థాపనకు పెట్టుబడులను ఆహ్వానిస్తున్నామన్నారు. పైరవీలు ప్రశ్న పత్రాలు నీకు కాకుండా పకడ్బందీగా టిఎస్పిఎస్సి ద్వారా పరీక్షలు నిర్వహణకు చర్యలు చేపట్టామన్నారు.

నిరుద్యోగ యువతకు ప్రకటించిన జాబ్ క్యాలెండర్ అనుగుణంగా పోటీ పరీక్షలకు సిద్ధం కావడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామ్మరు.సంక్షేమరంగంపై ఇందిరమ్మ ప్రభుత్వం లోతైన అధ్యయనం చేస్తున్నది ఇంక్లూసివ్ గ్రోత్లోకి ప్రజలను తీసుకురావడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఎలాంటి భయం లేకుండా స్వేచ్ఛ స్వాతంత్రం ఒత్తిడి లేని పాలన అందిస్తామని చెప్పినట్టుగానే చేస్తున్నామన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణలో ఎలాంటి ఉదాహరణ లేకుండా కఠినంగా వ్యవహరిస్తున్నామన్నారు.

ప్రజల ధనమాన ప్రాణాలు కాపాడటం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యతగా గుర్తించామన్నారు.

భైరవికారులు తాబేదారులకు లొంగకుండా ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా 30 రోజులు ప్రజాపాలన అందించిందన్నారు. ప్రజలు ఇచ్చిన ఈ పదవులను హోదాగా కాకుండా బాధ్యతగా స్వీకరించి పారదర్శకంగా జవాబుదారీగా ప్రజాపాలన చేస్తున్నామన్నరు. ఆరు గ్యారెంటీల హామీల అమలుకు ప్రజాపాలన ద్వారా దరఖాస్తులను స్వీకరించామన్నారు. రాష్ట్రంలో విద్యా వైద్యం బలోపేతం చేయడానికి ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ప్రభుత్వ యూనివర్సిటీలను బలోపేతం చేసి విద్యార్థులందరికీ ప్రపంచీకరణలో భాగంగా పెరుగుతున్న పోటీ తత్వాన్ని ఎదుర్కొనే విధంగా వృత్తిపరమైన కోర్సులు తీసుకురావడానికి ఆలోచన చేస్తున్నామన్నారు. ప్రతి జిల్లాలో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని ఈ ప్రభుత్వం సంకల్పిస్తున్నది. ప్రజల అవసరాలు తీర్చేటువంటి స్కిల్ డెవలప్మెంట్ కోర్సులు తీసుకువస్తామన్నారు. ఈ సమావేశంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, జిల్లా పార్టీ అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్, శీలం వెంకట నర్సిరెడ్డి, వడ్డే నారాయణ, దొడ్డ పుల్లయ్య, పగడాల మంజుల, పమ్మి అశోక్, పొదిలి హరినాథ్, దాసరి దానియేలు, సూతకాని జైపాల్, బొర్రా రాజశేఖర్, ఎదునూరి సీతారాములు, జావిద్,పాలేటి నరసింహారావు, మల్లు రామకృష్ణ, నూతి వెంకటేశ్వర్లు, రాంపూడి రోషయ్య, యడ్లపల్లి వీరయ్య, గుగులోత్ రాము, రాయల నాగేశ్వరరావు, పోట్ల నాగేశ్వరరావు, నూతి సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.